మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో లిఫ్ట్ ల నిర్మాణాలు.. భూసేకరణ
➤ మిగతా 2వ పేజిలో..

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా
➤ మిగతా 3వ పేజిలో..

సూర్యాపేట | ఆదివారం | 25-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 182 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

- ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

**రాయ్‌పుర్,ఆగస్టు 24**(నిజం చెపుతాం న్యూస్ )

మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు**

విశాఖపట్టణం,ఆగస్ట్24నిజం చెపుతాం న్యూస్ )


బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## హైదరాబాద్‌లో

### అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన

# హైడ్రా దూకుడు

- చెరువు శిఖంలో కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత
- అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన
- కోర్టుకు వెళతామని ప్రకటన...ఆక్రమదారుడిని కాదని వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్24( నిజం చెపుతాం న్యూస్ )

హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మిడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. దీంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తోణ చర్యలు తీసుకున్న హైడ్రా వెంటనే కూల్చివేతలకు ఆదేశం ఇచ్చింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకున్నారు. హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని నాగార్జున పేర్కొన్నారు.

## ఎన్ కన్వెన్షన్‌పై పలు ఫిర్యాదులు

- మంత్రి కోమటిరెడ్డికి కూడా అందిన ఫిర్యాదులు
- హైడ్రాకు మంత్రి లేఖ..నిర్దారణతో కూల్చవేతలు

హైదరాబాద్,ఆగస్ట్24(నిజం చెపుతాం న్యూస్ )

ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమమని మంత్రి కోమటిరెడ్డికి పలు ఫిర్యాదులు అందాయి. చెరువు శిఖం ఆక్రమించి కట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి వెంకట్ రెడ్డి ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాశారు. కన్వెన్షన్ ఆక్రమణల వివరాలతోపాటు ఆధారలు, శాటిలైట్ చిత్రాలను అందించారు. మంత్రి లేఖపై విచారణ జరిపిన హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. అయితే మంత్రి ఫిర్యాదు చేసిన మూడు రోజుల్లోనే నిర్మాణాన్ని కూల్చివేయడం గమనార్హం. కాగా, తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం 29.6 ఎకరాలు ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 2014లో 2.39 ఎకరాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. ఆరేండ్లు గడిచేసరికి అంటే 2020 నాటికి 4.69 ఎకరాల్లో అక్రమ కట్టడాల సంఖ్య 32కు చేరింది.

## ఆక్రమణల కూల్చివేత సబబే

**ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై మంత్రి జూపల్లి**

న్యూఢిల్లీ,ఆగస్ట్24(నిజం చెపుతాం న్యూస్ )


హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చివేయడాన్ని మంత్రి జూపల్లి సమర్థించారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. శనివారం ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఎన్ కన్వెన్షన్‌పై గతకొంతకాలంగా పెద్దఎత్తులో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు.ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే

- రైతురుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి
- భూమాత పోర్టల్‌పై ప్రజల్లో చర్చ పెట్టాలి
- పూర్తిస్థాయి రుణమాఫీ కోసం 29న ధర్నాలు
- మీడియాతో సిపిఎం నేతలు తమ్మినేని, బివి రాఘవులు

హైదరాబాద్,ఆగస్ట్24నిజం చెపుతాం న్యూస్ )

ఎక్కడ అక్రమాలు ఉన్నప్పటికీ కూల్చివేయడం మంచి నిర్ణయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. హైడ్రాపై సీపీఎం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం మీడియాతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ మాదిరి కాకుండా.. ఆక్రమణలు మొత్తం కూల్చివేయాలని చెప్పారు. ఆక్రమణలు చేస్తున్న వారికి అనుమతించిన అధికారులను కూడా శిక్షించాలని చెప్పుకొచ్చారు. భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని అన్నారు. రుణమాఫీని పక్కదోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు రూ. 18,000 కోట్లు రుణమాఫీ చేసి పూర్తిగా రుణమాఫీ అయ్యింది అంటే ఎలా? అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అవసరం లేదని



రేవంత్ రెడ్డి నోటిమాట చెప్పారని అన్నారు. కానీ రుణమాఫీ కావాలంటే అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29తేదీన రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తున్నామని తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం పర్యటనలు ఉంటే తమ సీపీఎం నేతలను ముందస్తు అరెస్ట్ చేశారని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలు ఉంటే కూడా ముందస్తు గా సీపీఎం నేతలను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ అవలంబించిన విధానాలను కాంగ్రెస్ కొనసాగాస్తుందని ఆరోపించారు. రెండు గ్రామాల్లో రుణమాఫీపై స్టడి చేశామని తెలిపారు. 1100 మందికి 300మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్. బీజేపీని వదిలేసి బీఆర్ఎస్ వెంట పడుతుందని తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి
- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

గుంటూరు,ఆగస్ట్24(నిజం చెపుతాం న్యూస్ ) ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా వైసీపీ ప్రభుత్వం మార్చిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపణలు చేశారు. ప్రజల ఆదరాభిమానాలు ఉంటేనే రాజకీయాల్లో గెలుపు సాధ్యమవుతుందని తెలిపారు. ఆదర్శ రాజకీయాలు చేసే నాయకుల్లో ధూళిపాళ్ల ముందుంటారని తెలిపారు. కోవిడ్ సమస్యలను అధిగమించి డీవీసీ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుం దని తెలిపారు. ఆరేళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో డీవీసీ హాస్పిటల్ ముందుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మానసిక సమస్యలు ఉన్నవారు సమాజానికి ప్రమాదకరమని అన్నారు. ప్రతి వ్యక్తి ప్రాణాలు కాపాడేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. చితికిపోయిన రాష్ట్రాన్ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఐదేళ్లలో ఖచ్చితమైన అభివృద్ధి మార్క్‌ను చూపిస్తామని అన్నారు.

## ఈ సి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు..



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 24 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈ సి విద్యాసాగర్ ఆదర్శపాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రాంగణాల్లో చిన్నారులు గోపిక,శ్రీకృష్ణుడి వేషధారణలతోఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి,మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు,ఆటపాటలల్లో ప్రోత్సహించాలని,వీటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్ కిడ్స్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప గుడి దగ్గర గల ఆర్.ఎస్ కిడ్స్ స్కూల్ పాఠశాలలో కరస్పాండెంట్ సంటి సురేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పండుగల్లో కృష్ణాష్టమి వేడుకలు ఒకటని వారు అన్నారు.విద్యార్థులు కృష్ణుడు,గోపికల వేషాదరణ లో కృష్ణాష్టమి పండుగ వాతావరణాన్ని కల్పించే విధంగా పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడు,గోపికల వేషధారణతో,ఆట పాటలతో గోపిక,కృష్ణ వేస్తూ విద్యార్థుల చే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారన్నారు. పాఠశాలలో ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు డ్రాయింగ్,చెస్,కరాటే,డాన్స్ కల్చరల్ యాక్టివిటీస్ తో పాటు క్రమ శిక్షణతో కూడిన విద్యను మా పాఠశాల అందిస్తుందని వారు అన్నారు.విద్యార్థుల తల్లి,దండ్రులకు కృష్ణాష్టమి శు భాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ వెంకట్,పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు సరిత,దేవి, రోజా,అనిత,నాగేశ్వరి, శకుంతల,ఫర్హీన,సమీనా,అను పల్లవి,అవినాష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాచిదేవుడు-మడేలయ్య దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగుల నరసింహ్మా



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 24 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండలం కుర్మకొత్తగూడెం గ్రామంలో శ్రీమాచిదేవుడు, మడేలయ్యా,సీతమ్మ,ఈదమ్మ తల్లి మూడవ వార్షికోత్సవంలో,నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ముద్దంగుల నరసింహ్మా,పాల్గొన్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల లింగస్వామి,ని ముద్దంగుల నరసింహ్మా,ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,రాచకొండ రమేష్ బాబు,గణం అంజయ్య,బాలగోని మల్లేష్ గౌడ్,కుర్మా కొత్తగూడెం దేవాలయ కమిటీ,రజక సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ఫర్ జస్టిస్" ప్రధాన కార్యాలయం ప్రారంభం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24(నిజం చెపుతాం). మిర్యాలగూడ చర్చి రోడ్డు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం కాంప్లెక్స్ లో "అడ్వకేట్ ఫర్ జస్టిస్" లీగల్ సొసైటీ వారి ప్రధాన కార్యాలయం శనివారం రోజున ఘనంగా ప్రారంభించబడింది. సీనియర్ సివిల్ జడ్జ్ సుజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ సబ్ రిజిస్టర్ బలరాం ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ కార్యదర్శి మచ్చ మధుకర్ ఆధ్వర్యంలో వివిధ ప్రముఖులు హాజరయ్యారు.

ఈ కార్యాలయం ద్వారా పేదవర్గాలకు మరియు థర్డ్ జెండర్ వారికి పూర్తిగా ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని, మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే సొసైటీ చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని విధాలా సహకరించబోతుందని సొసైటీ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ అలుగుబెల్లి భూపతి రెడ్డి తెలియజేశారు. ఇక నుంచి 24 గంటల పాటు అందుబాటులో ఉండే ఈ సేవలు, న్యాయ సహాయం అవసరమున్న ప్రతిఒక్కరికీ సులభంగా లభ్యం కానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి స్వరాజ్యం దైద శ్రీనివాస్ సొసైటీ సభ్యులు గణేష్, జ్యోతి, శ్రీకాంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మునగాల శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో లిఫ్ట్ ల నిర్మాణాలు.. భూసేకరణ




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూములకై వెంటనే భూసేకరణ ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణ పై నీటిపారుదల, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి అవసరమయ్యే భూముల పూర్తి వివరాలుతో ప్రతిపాదనలు పంపించాలని, ఎక్కడైనా ప్రభుత్వ భూములు, అసైన్ భూములు ఉన్నట్లయితే వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే పట్టా భూములు ఉంటే సంబంధిత రైతులతో దింపులు జరిపి నిబంధనల ప్రకారం485సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం అలాంటి భూములను సైతం సేకరిస్తామని, లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఎక్కడ భూములు అవసరమో వాటి వివరాలన్నింటిని తక్షణమే పంపించాలని ఆదేశించారు.మిర్యాలగూడ డివిజన్లో నెల్లికల్ స్టేజ్ 1 కు సంబంధించి 7.4 ఎకరాలకు వారంలోపు పి ఎన్ జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సంయుక్త తనికి బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ల భూ సేకరణకుసోమవారం నుండి అన్ని మండలాలలోసంయుక్త తనిఖీలు ప్రారంభించాలని ఆయనఅన్నారు.ఆర్డీవోలు భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాజెక్టుల భూ సేకరణ పనులకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ పనులు చూసే విభాగం సైతం లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, ఆయా లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణ సమీక్ష సందర్భంగా కలెక్టర్ తో వివరాలను తెలియజేశారు.

## నూతన భూ చట్టాలపై కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్




రాజాపేట,ఆగస్టు24(నిజంచెపుతాం )

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికై నూతన ఆర్ ఓ ఆర్ – 2024ముసాయిదా బిల్లుపై ప్రజా అభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చర్చా గోష్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కలెక్టర్ హనుమంతు కె జెండగె ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న పలు భూసమస్యలకు నూతన చట్టంలో పరిష్కారం చూపాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే చేపట్టాలని కోరారు. అదేవిధంగా భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించుట కోసం గ్రామీణ స్థాయిలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని, జమాబంధీ వ్యవస్థను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ నక్షలు, టిపన్లు, సేత్వార్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సాదా బైనమా భూములకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నారు. నూతన ముసాయిదా చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణకు మరో నెల రోజుల గడువు పెంచాలని కోరారు .

## ఫౌండేషన్ చైర్మన్ కంది వెంకట్ రాంరెడ్డి పుట్టినరోజు సంధర్భంగా..

### కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



విద్యా వాలంటరీ కోసం 6 నెలల జీతం ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చిన ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చంద్రకళ రెడ్డి

మోటకొండూరు: ఆగస్టు 24(నిజం చెపుతాం)

నిరుపేద విధ్యార్థులకు సహాయం చేయడం కోసమే కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ స్థాపించాం అని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ కంది చంద్రకళ రెడ్డి అన్నారు.ఫౌండేషన్ చైర్మన్ కంది వెంకట్ రాంరెడ్డి పుట్టిన రోజు సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు. ఈ సంధర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ బడులకు మునుపటి వైభవం రావడమే మా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు. నిరుపేద విధ్యార్థులకు మా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా మా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాలు,సేవా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు,బియ్యం పంపిణీ లాంటి స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని వాటితో పాటు ప్రభుత్వ బడుల్లో ఉండే విధ్యార్థులకు కూడా మా సహకారాలు ఉండాలనే లక్ష్యంగా ఇప్పుడు పని చేస్తున్నాం అని అన్నారు. పాఠశాలకు భవిష్యత్ లో ఎలాంటి సహకారం కావాలన్న మేము అందిస్తాం అని తెలిపారు. సమావేశంలో మాట్లాడుతుండగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత మాకు విద్యావాలంటరి అవసరం ఉందని చెప్పగానే వెంటనే స్పందించిన చంద్రకళా రెడ్డి విద్య వాలంటరీనీ ఏర్పాటు చేసుకోవాలనీ వారికి కావాల్సిన 6 నెలల వేతనం మేము మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తాం అని స్టేజి మీద నుండి ప్రకటించి హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు గఫర్ మాట్లాడుతూ దాతల సహకారం మా పాఠశాలకు ఎంతో అవసరం అని అన్నారు. మైక్ సెట్ అందించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. మా పాఠశాలలో విద్యార్థులు అంత క్రమ శిక్షణతో ఉంటారని అన్నారు .గత ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఈ ఏడాది కూడా తప్పకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్,చేయూత ఫౌండేషన్ చైర్మన్,కవి నాయకుడు వాకిటి రామ్ రెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యారాలు రజిత,చాడ శశిధర్ రెడ్డి,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శాంతమ్మ,కాటేపల్లి మాజీ సర్పంచ్ ఏనుగు నాగిరెడ్డి, గ్రామస్తులు కంచర్ల బీరప్ప,నాగయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్ ఉపాధ్యాయ బృందం నరసింహ రెడ్డి,నాగరాజు, మంజుల,పాండు రంగం,ఉమ రాణి,జైనుల్ల ఉద్దిన్,పుష్పాలత,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని కలిసిన చౌటుప్పల్ 19వ వార్డు ప్రజలు



ఆర్టీసీ ప్రహరీ గోడ పక్కన ఉన్న 10 ఫీట్ల రోడ్డు ని 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని వినతి

చౌటుప్పల్, ఆగస్టు24 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 19వ వార్డు ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శనివారం హైదరాబాదులోనే వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు.ఆర్టీసీ బస్టాండ్ ప్రహరీ పక్కన ఉన్న పది ఫీట్ల రోడ్డును 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ రోడ్డును 40 పిట్ల రోడ్డుగా విస్తరించడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీలోని స్థానిక ఊర చెరువును భవిష్యత్తులో మినీ ట్యాంకుబండ్ గా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్టాండు పక్కనుండి 19వ వార్డుకు,మినీ ట్యాంకుబండ్ కు రాకపోకలకు వెసులుబాటుగా ఉంటుందని,అదేవిధంగా ఈ రోడ్డు వెడల్పు ద్వారా ఆర్టీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించుకుంటే సంస్థకు కూడా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా... సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విస్తరణ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థలలో కృష్ణాష్టమి వేడుకలు



చౌటుప్పల్,ఆగస్టు24 (నిజంచెపుతాం):

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో ప్రీ ప్రైమరీ బాలికలు 552 మంది గోపికలుగా,631 మంది బాలూరు కృష్ణుని వేషాధారణలో పాల్గొని ఉట్టి కొట్టి,పిల్లనగ్రోవి వాయించి శ్రీకృష్ణుని బాల్య చరిత్రను విద్యార్థినీ విద్యార్థులు కళ్లకు కట్టినట్టు ప్రదర్శించే ఆటపాటలతో అలరించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి విద్యా సంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. కృష్ణుడు గురువులకు,జగత్తుకు అందరికీ గురువు అని అందుకే "కృష్ణం వందే జగద్గురు" అంటారని అన్నారు.గురువు కావాలంటే పరిజ్ఞానం,సంస్కారం ఉండాలని జగతికే గురువైన కృష్ణుని వద్ద నుంచి జ్ఞానాన్ని మనం పొందాలని వారు బోధించిన భగవద్గీత ఉత్తమమైన గ్రంథం గా వెలుగుతుందని, భగవద్గీత లోని జ్ఞానాన్ని సంస్కారాన్ని విద్యార్థులందరూ పొందాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తిని పొంది జ్ఞాన విజ్ఞానాలను పొందాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి


ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు



ఆలేరు ఆగస్టు 24 (నిజం చెపుతాం)

భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై రాజకీయ పార్టీలు దళిత సంఘాలు మైనారిటీ సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు.దేశంలోనే మూడవ అతిపెద్ద స్థిరాస్తి గల సంస్థగా ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు ను పాలకులు ఇప్పటికే నిర్వీర్యం చేశారని,ఈ బిల్లు ద్వారా తీసుకువచ్చిన 40 సవరణలు సంబంధిత వర్గాలతో గాని మేధావులతో కానీ సంప్రదించకుండా ఏకపక్షంగా పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని ప్రధాన రాజకీయపక్షాలు అన్ని ఈ బిల్లును వ్యతిరేకించడం వలన కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జే.పీ.సి) కి అప్పజెప్పిందని అన్నారు.

## మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక కొరకు మండల కమిటీ సమిష్టి సమావేశం



హాజరైన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు

మోటకొండూరు: ఆగస్టు 24(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి ఆగస్టు 15వ తేదిన రాజీనామా చేసిన విషయం విధితమే.ఇట్టి విషయమై మండల పార్టీ గౌరవ అధ్యక్షులు వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అన్ని గ్రామశాఖల అధ్యక్షులు మండల కాంగ్రెస్ బాద్యులు ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్ అన్ని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి కాలిగా ఉన్నటువంటి మండల పార్టీని భర్తీ చేసే విషయమై అభిప్రాయ సేకరణ కోరగా (ఆసక్తి ఉన్నవాళ్లు కూడా తమ అభిప్రాయాలు చెప్పాలని కోరగా)అన్ని గ్రామశాఖలు మాట్లాడుతూ...గతంలో తెరాస ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీగా మండల అధ్యక్షులుగా సమర్ధవంతంగా సేవలాందిస్తూ గ్రామ గ్రామాన పార్టీని పటిష్టంగా నిర్మాణం చేసి ప్రతిపక్షంలో కూడా ఎన్నిక ఏదైనా కూడా మంచి ఫలితాలు తీసుకురావడలో తమ సమర్థతను నిరూపించుకున్న విద్యావంతుడు సిరబోయిన మల్లేష్ యాదవ్ గారి పేరును ప్రత్తిపాదించడం జరిగింది.ఇట్టి ప్రతిపాదనను కార్యకర్తలు బలపర్చడం జరిగింది. ఇట్టి అభిప్రాయ సేకరణ విషయాన్నీ త్వరలో గౌరవ శాసనసభ్యులు గారికి దృష్టికి కూడా తీసుకుపోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రాంత గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలి




– బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో నిత్యం బీసీ సమస్యలపై గళం విప్పుతు. బీసీలను అణగారిన కులాలుగా చూస్తున్నటువంటి వాళ్ళని భరతం పడుతూ బీసీ సమస్యలే తన సమస్యలుగా బీసీల అభివృద్ధి తన సంక్షేమంగా భావించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు నూతనంగా ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించి బీసీల గొంతుకకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని అయినా అన్నారు ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ కూడా నిత్యం బీసీ సమస్యలపైనే బీసీలు ఎదుర్కొంటున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలు ముందుండాలని నిత్యం ప్రశ్నించే గొంతుక ను గౌరవించి బిసి ల తరుపున తీన్మార్ మల్లన్న మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన కోరారు... ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, ఎర్రవెల్లి గంగాధర్, మహేశ్వరపు నరేష్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

పల్లగట్టు తండా,మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్,బానోతు కిషన్ నాయక్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 24 (నిజంచెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని పల్లగట్టు తండా,మాజీ సర్పంచ్,సింగిల్ విండో డైరెక్టర్,బానోత్ కిషన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కెసిఆర్ కి ఎదురు నిలబడిన ఒకే ఒక్క నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న నాయకుడు,ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా ఉండి ఆదుకునే వ్యక్తి రాజగోపాల్ రెడ్డి,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని కిషన్ నాయక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



చౌటుప్పల్,ఆగస్టు24 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ నగర్ లో గల గౌతమ్ స్కూల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోపికలు, చిన్ని కృష్ణుల వేషధారణలో అందరినీ అలరించారు.పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ చిందం గణేశ్వర్ ఆధ్వర్యంలో గోపికలు చిన్ని కృష్ణులతో ఉట్లు కొట్టించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ,ఉపాధ్యాయ బృందం జిలాని, భవాని,అక్షిత,సరోజ, మాలతి,వసంత నవిత,రజిత,దీపిక, అశ్విని,శ్రీదేవి,స్వాతి శిరీష,లక్ష్మణరావు, భానుసుధ,అనూష, ప్రసన్న,భవాని మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాంకుడోత్ బాజు కి తిప్పన ఘన నివాళి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

దామచర్ల మండలం బాలాజీ నగర్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ రవీందర్ గారి మాతృమూర్తి, యువజన నాయకులు వాంకుడోత్ సురేష్ మరియు వాంకుడోత్ అఖిల్ గార్ల నాయనమ్మ శ్రీమతి వాంకుడోత్ బాజు గారు 75 సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలుసుకొని వారి నివాసానికి మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి గారు, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ గారు, మాజీ సర్పంచులు ధనావత్ సైదా నాయక్, ధనావత్ శంకర్ నాయక్, నాయకులు బిక్షం యాదవ్, జటావత్ వినోద్ నాయక్, వాంకడోత్ సైదా నాయక్ తదితరులు వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



చౌటుప్పల్,ఆగస్టు24 (నిజంచెపుతాం):

రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో కుంట్లగూడెం గ్రామానికి చెందిన మిరియాల యశోద భర్త కీ:శే స్వామి మరియు చౌటుప్పల్ పట్టణం బీసీ కాలనీకి చెందిన మహేశ్వరం విద్య కీ:శే భర్త నరేందర్ గార్లకు ఒక్కొక్కరికి 15000/-వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం చేతుల మీదుగా వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ స్మారక ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ నల్ల నర్సింహా,కుంట్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్,బ్లాక్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి గుండు నర్సింహ,మండల కాంగ్రెస్ సభ్యులు గుండు వెంకటేశం,గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యదర్శి భోగ అంజన్ దాస్,సీనియర్ నాయకులు వల్లకాటి అనిల్ కుమార్,ఈపూరి శేఖర్ పాల్గొన్నారు. మరియు చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్చం సత్యం,శ్రీను,దేప రాజు,ఎండి చాంద్ పాషా,ఖాదీర్,గంజి బాలయ్య,పల్చం యాదయ్య,మహేశ్వర విద్య తదితరులు పాల్గొన్నారు.

## చందన స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



చౌటుప్పల్,ఆగస్టు24 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని చందన స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణులు మరియు గోపికల వేషధారణలో విచ్చేశారు.అందాల చిట్టి గోపికమ్మలు, చిన్ని కృష్ణుని నెత్తిమీద కిరీటం, నెమలి పించం, పిల్లనగ్రోవి తో బుడిబుడి అడుగులు వేసుకుంటూ చూపరులను ఆకర్షించారు. వేషధారణలోని చిన్నారులు “బృందావనం నుంచి కృష్ణుడు వచ్చాడే” పాటకు సామూహికంగా నృత్యాలు చేసి పాఠశాలను ఒక బృందావనంగా తలపించారు.మన దేశ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా చరిత్రలో లిఖించబడ్డ పురాణ గాథల పట్ల అవగాహన కల్పిస్తూ అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు ఉపాధ్యాయినీలు కూడా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మరియు అధ్యాపక బృందం కే.స్వప్న, పద్మ,గీత, రేణుక, స్వప్న,అర్చన, జగదీశ్వరి,కవిత, రమ,దీప,శ్రీలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



చౌటుప్పల్,ఆగస్టు24 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా రీజినల్ రింగ్ రోడ్డులో ప్లాట్లు, భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల పరిధిలో అనేకమంది పేదలు,రైతులు భూములు,ఇళ్లు కోల్పోతున్నారని ప్రభుత్వం రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్ల దూరం నుండి త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ కావాల్సి ఉండగా,చౌటుప్పల్ లో మాత్రం 28 కిలోమీటర్ల లోపలనే అంతేకాకుండా మరీ మున్సిపల్ పరిధిలోనే త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ చేశారు.దీనివల్ల భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి అది అవరోధంగా మారుతుంది అన్నారు.తక్షణం రోడ్డు రవాణా శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు వెంటనే చర్య తీసుకునే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చాలని భూములు,ప్లాట్లు,ఇళ్లు కోల్పోతున్నబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని,బదులుగా భూములు కేటాయించి, భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. తదనంతరం చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం అందజేశారు.తర్వాత భూనిర్వాసితులందరూ ప్రదర్శనగా వెళ్లి చౌటుప్పల్ బస్టాండ్ కూడలి జాతీయ రహదారిపై బైఠాయించారు.ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లాగౌరవ అధ్యక్షులు బండారు నరసింహ,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బూర్గ కృష్ణారెడ్డి,ఆకుల ధర్మయ్య,చీరిక సంజీవరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,భూ నిర్వాసితులు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, బారతరాజు సత్యం, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచికంటి భాస్కర్, పుష్కాగుల రమేష్, సందగల్ల మల్లేష్,జాల వెంకటేశం,జాలా జంగయ్య,శ్రీశైలం, అంజయ్య, యాదయ్య,మైసయ్య నరసింహ,శ్రీకాంత్,జాల బుచ్చమ్మ,పార్వతమ్మ, జయమ్మ,లక్ష్మమ్మ, భార్గవి ,గుండెబోయిన సత్యనారాయణ, గాలయ్య,రంగయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి

వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

చిన్నారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు హమీద్ షేక్ నిర్వర్తిస్తున్న కృషి అభినందనీయం : డాక్టర్ ప్రశాంత్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమాన్ని శనివారం మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్స్ కాలనీలోని డాక్టర్ ప్రశాంత్ దంత వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి డాక్టర్ శిరీష తో కలిసి విజేతలకు జ్ఞాపికలను, పతకాలను ప్రదానం చేసిన అనంతరం డాక్టర్ ప్రశాంత్ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పఠనాభిరుచులను మెరుగు పర్చుకోవాలని కోరారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు 20 ఏండ్ల నుంచి హమీద్ షేక్ నిర్వర్తిస్తున్న కృషి అభినందనీయం, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ కేకే జయరాజన్, నేతాజీ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, శంకర్, కాతోజు సైదులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు. -హమీద్ షేక్

# తెలంగాణ రాష్ట్ర ఎస్ టి కార్పొరేషన్ చైర్మన్‌గా తేజవత్ బెల్లయ్య నాయక్ గారి కి ఘన సన్మానం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

ఈ నెల 26వ తేదీ సోమవారం నాడు నల్గొండలో క్లాక్ టవర్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్‌లో తేజవత్ బెల్లయ్య నాయక్ గారి సన్మాన కార్యక్రమం జరుగనుంది. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను నియమించిన సందర్భంగా ఈ ఆత్మీయ సన్మానం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మేధావులు, గిరిజన ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎల్ హెచ్ పి ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు సిద్దు నాయక్ పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు పాల్గొంటారు. అలాగే, జిల్లా నుంచి పలువురు గిరిజన ఎమ్మెల్యేలు, వారిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొనే అవకాశం ఉంది.ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన ప్రజా ప్రతినిధులు అందరూ మధ్యాహ్నం 1 గంటకు హాజరుకావాలని అభ్యర్థిస్తున్నారు.

## పారిశుధ్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి శ్రీనివాస పెట్రోల్ బంక్ వరకు జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా, కార్మికులు సమయపాలన పాటిస్తూ, పట్టణాన్ని ఎల్లవేళలా శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ పరిశీలించారు. ఉదయం నిర్వహించిన ఈ శుభ్రత కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని కార్మికులను ప్రోత్సహించారు. పట్టణ ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు.

# సబ్ కలెక్టర్ నియామకం పై హర్షం బీసీ జేఏసీ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్ట్ 24(నిజం చెపుతాం). మిర్యాలగూడ కు సబ్ కలెక్టర్ ను నియామకం చేయడం పై బీసీ జెఏసి హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా బీసీ జెఏసి నాయకులు బంటు సైదులు మారం శ్రీనివాస్ రాపోలు పరమేష్, కోల సైదులు శనివారం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ దగ్గర ఉన్న బీసీ భవన్ బయట హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా కోసం అన్ని సామాజిక ప్రజలు వివిధ రకాల గా జిల్లా కావాలని కోరడం జరిగినది. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తు అదేవిధంగా మిర్యాలగూడ నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయం చేయడం అభినంద నీయం అని అన్నారు..దీనితో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉంది అన్నారు. మిర్యాలగూడ నేను నా మిర్యాలగూడ లో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ చేపడుతున్న కార్యక్రమాలను మరియు అధికారులు చేపట్టబోయే కార్యక్రమాలతో మిర్యాలగూడ నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది అన్నారు...ఈ కార్యక్రమం లో సీనియర్ బీసీ నాయకులు సత్యం సార్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, మారం శ్రీనివాస్ ,తోట వెంకటేశ్వర్లు, చల్ల సోమలింగంయాదవ్, అమృతం రవీందర్, నరసింహ చారి.. తదితరులు పాల్గొన్నారు..

## ఆవేదన భరితం రజకుల జీవితం, రజకులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 24(నిజం చెపుతాం) తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్.. యాదాద్రి భువనగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రజకుల జీవితాలు ఆవేదన భరితంగా మారిపోయాయని రజకులు అనేక వివక్షతలకు గురవుతున్నారు అని ఆయన అన్నారు..... రజకులపై పెత్తందారులు దాడులకు పాల్పడుతున్నారు సాంఘిక బహిష్కరణలు చేస్తున్నారు... నిజామాబాద్ జిల్లాలో రజకులను 8 నెలలుగా సాంఘిక బహిష్కరణ చేస్తే రజకులు ఐక్యంగా పోరాటం చేసి విజయం సాధించాం కానీ ఎక్కడ కూడా రజకులపై దాడులు సాంఘిక బహిష్కరణలు పునరావృతం కాకుండా రజకులకు రక్షణ కల్పించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాంటి రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

## యాదాద్రి పుణ్యక్షేత్రంలో భక్తులకు రూ.5 భోజనం ఏర్పాటు చెయ్యాలి



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేత

యాదగిరిగుట్ట, ఆగస్టు24(నిజంచెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు.నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఈ క్రమంలో రాత్రి సమయంలో బస చేసే వారితో పాటు ఇక్కడి సామాన్య భక్తులు వారి ఆకలి తీర్చుకునేందుకు ఇక్కడి హెూటల్స్ లో తినాలంటే విపరీతంగా ధరలు ఉండటంతో సామాన్య భక్తులు ఇబ్బంది పడుతున్నారని. అంతే కాకుండా దేవాలయం కేంద్రగా ఉన్న నిత్యాన్నసత్రం కూడా భక్తులు చేరుకునేందుకు దూరంగా ఉండటం.. అక్కడికి చేరుకునేందుకు సరైన మార్గం లేకపోవడం.ఆటో ప్రయాణం కూడా ఎక్కువ ధరలు ఉంటడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని భాగ్యనగరంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే మధ్యాహ్న భోజన పథకం. యాదాద్రి పుణ్యక్షేత్రంలో రోజు రెండు పూటలా ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కొకల సందీప్. బజరంగ్ దళ్ యాదాద్రి జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్.ఆలేరు పట్టణ సంయోజక్ ప్యారపు శివకృష్ణ.రాజాపేట మండల సంయోజక్ సట్టు నాని, గౌరాయపల్లి గ్రామ శాఖ నల్ల గణేష్, విశ్వహిందూ పరిషత్ గ్రామశాఖ అధ్యక్షులు దుశెట్టి పవన్ కుమార్ భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వాసి సంగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్,ఎంబ్రాయిడ్ వర్క్ సర్టిఫికెట్ల అందజేత



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 24 (నిజంచెపుతాం):గ్రామీణ మహిళలు,యువతులు స్వయం ఉపాధి సాధించాలనే ముఖ్య ఉద్దేశంతో సర్వేలు గ్రామ మహిళలకు,యువతులకు 'విశ్వాసి సంగతి' స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 2 రెవ జి.సాల్మన్ నేతృత్యంలో విశ్వ వాణి చర్చి కేంద్రంగా కుట్టు మిషన్,ఎంబ్రాయిడింగ్ వర్క్ కోర్సులలో ఉచితంగా 38 ముప్పై ఎనిమిది మంది శిక్షణ పొందారు.6 ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలు,యువతులకు ఆ సంస్థ నేషనల్ డైరెక్టర్ రెవ కె. విజయ్ బాబ్జి,రాష్ట్ర జనరల కోఆర్డినేటర్ రెవ ఇఆర్ రాబర్ట్,జిల్లా కోఆర్డినేటర్ 2 రెవ బి. అనిల్‌బాబు చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు.ఈ సందర్భంగా రెవ.జి సాల్మన్ మాట్లాడుతూ మా వంతు బాధ్యగా భావించి మహిళలకు,యువతులకు కుట్టు మిషన్, ఎంబ్రాయిడింగ్ కోర్సులలో శిక్షణ ఇప్పించామని,స్థానిక ఎంఎల్ఎ రాజగోపాల్ రెడ్డి స్పందించి వీరికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కుట్టు మిషన్లు, ఎంబ్రాయిడింగ్ మిషన్లు ఇప్పించి సహాయ పడాల్సిందిగా కోరుతున్నాం అని తెలిపారు.

## టీ స్టాల్ లో అక్రమంగా మద్యం నిల్వలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 23 (నిజం చెపుతాం) టీ స్టాల్ లో అక్రమంగా మద్యం నిల్వచేసిన సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోని గణేష్ నగర్ లారీ అసోసియేషన్ పక్కన ఉన్న రాము టీ స్టాల్ లో అక్రమంగా మద్యం నిలువ చేశారు.మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ తనకున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. అంతో టీ స్టాల్ లో ఎనిమిది కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్లు, 69 కింగ్ ఫిషర్ లైట్ బీర్లు, ఆరు బడ్ వైజర్ బీర్లు, 8 హైవర్డ్స్ 5000 బీర్ల నిలువలు ఖాళీ బస్తాల కింద దాచిపెట్టి ఉన్నాయి. దాంతో నిలువ చేసిన మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడు రామావత్ అశోకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సెర్ఫ్ కార్యక్రమాలపై సమీక్షా....



సెర్ఫ్ రాజీ పడని సిద్ధాంతాల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు..లి

సూర్యాపేట ఆగస్టు 24 నిజం చెపుతాం న్యూస్

మండలంలో వినూత్న ఔత్సాహిక మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్ నీ ఏర్పాటు చేయాలి....

ప్రతి మండలంలో %వూ౨+/ ఋ% సమావేశాలు తప్పకుండా నిర్వహించాలి....

సెర్ఫ్ జిల్లా నుండి మండల మరియు గ్రామ స్థాయి వరకు ఎనమిది సూత్రాల గుడ్ గవర్నెన్స్ విధానాలను అమలు చేయాలి....

బ్యాంక్ లింకేజి టార్గెట్ ఈ సంవత్సర డిసెంబర్ వరకు పూర్తి చేయాలి...

బ్యాంక్ లింకెకి %చీూా% నీ 3% కు తగ్గించాలి....

ప్రతి %వూ౨+% సమావేశంలో మూడు అంశకు ఎజెండా లో చేర్చి చర్చ నిర్వహించాలి,%ూజూచీణ,ూవీజ జ౨జుజఖఖూ, చీఖ=×ు×ూచీ/ ూచీ× ణ=ఖ+ జూవీూ+×చీజు/ఞవీ×ూ×జ ఋ×ూజుచీజజు

% సేర్ఫ్ శాఖ సిబ్బంది సమీక్ష సమావేశం లో జిల్లా కలేక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సేర్ఫ్ స్థాపనలో తీసుకున్న రాజీలేని కోర్ సిద్ధాంతాల పట్ల ఎవరు నిర్లక్షం చేయొద్దు,ప్రతి %వూ౨+% సమావేశాలు గ్రామ స్థాయిలో క్రమం తప్పకుండా నిర్వహించాలి,బ్యాంక్ లింకేజీ టార్గెట్స్ నీ వంద శాతం పూర్తి చేసి %చీూా% రికవారి 1శాతం దిగువ కు తగ్గించాలి, గ్రామ స్థాయిలో వినూత్నంగా మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి తద్వారా ఎస్ హెచ్ మహిళలకు అదనపు ఆదాయాలను అందిస్తూ పేదరికము నుండి బైటికి వచ్చేలా విజన్ ను ప్లాన్ చేసుకోవాలని సిబ్బందికి కలేక్టర్ పలు సూచనలు చేసారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా లేదా ఇతరత్రా కార్యక్రమాలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం గూగుల్ మీట్ ద్వారా రివ్యూ తీసుకుంటానని కలెక్టర్ తెలియజేయడం జరిగింది.%ణ=ఞూ% అప్పారావు మాట్లాడుతూ కలెక్టర్ గారు సూచించిన విధంగా అన్ని రకాల కార్యక్రమాలను సూక్ష్మంగా పర్యవేక్షణ చేస్తానని మరియు ప్రాజెక్టు సిద్ధాంతాలు మరియు టార్గెట్స్ లను వంద శాతం అయ్యేలా సిబ్బంది నీ పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తూ ,అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు అన్ని మండలాల %వీణూ% గార్లు,%ఞవీ% గార్లు లు,%ూవీ% లు,హెడ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొల్లెపాక బుచ్చయ్య కు నివాళు లర్పించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..

సూర్యాపేట ఆగస్టు 24 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని %ఎఎ% ఎన్క్లెవ్ టౌన్ షిప్ లో అనారోగ్యంతో మృతి చెందిన నెమ్మికల్ మాజీ సర్పంచ్ బొల్లెపాక బుచ్చయ్య మృతదేహానికి మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే మృతికి సంబందించిన వివరాలు తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నూతన భూ చట్టాలపై కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



మోటకొండూరు: ఆగస్టు 24(నిజం చెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికై నూతన ఆర్.ఓ.ఆర్ -2024 ముసాయిదా బిల్లుపై ప్రజా అభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చర్చా గోష్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కలెక్టర్ హనుమంతు జండగేని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న పలు భూసమస్యలకు నూతన చట్టంలో పరిష్కారం చూపాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే చేపట్టాలని కోరారు. అదేవిధంగా భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించుట కోసం గ్రామీణ స్థాయిలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని, జమాబంధీ వ్యవస్థను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ నక్షలు,టిఫన్లు, సేత్వార్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సాదా బైనమా భూములకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నారు.నూతన ముసాయిదా చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణకు మరో నెల రోజుల గడువు పెంచాలని కోరారు.

## సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనప్ రెడ్డి, ప్రిన్సిపల్ జీట్ట సంగీత

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 24(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక సాధన ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు చిన్ని కృష్ణుడు, చిన్ని గోపికల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. ఆ చిన్నారి గోపికల కృష్ణులతో ఉట్లు కోటించారు. ఈ సందర్భంగా సాధన స్కూల్ కరస్పాండెంట్ జిట్ట ధనప్ రెడ్డి, ప్రిన్సిపల్ జీట్ట సంగీత మాట్లాడుతూ... మానవ జీవితం కృష్ణుడి లిలాలతో ముడి పడి ఉన్నాయి అని చిన్నారి గోపికల నూత్యలు కృష్ణుల ఉట్లు కొట్టే ఆటలు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను బాగా ఆకట్టుకున్నాయని ఇలాంటి కార్యక్రమాలతో మా పాఠశాల పిల్లలు, విద్యార్థి విద్యార్థినిలు మరి ఎన్నో విషయలు తెలుసుకొని నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుట్ట రవి,మలిపెద్ది వెంకట్ రెడ్డి, సిహెచ్ భవాని,స్వప్న విద్యార్ధిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



హుజూర్ నగర్ ఆగస్టు24 (నిజం చెపుతాం)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 26,27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం లో మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మిక పేదలందరికీ ఇంటి స్థలము ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వెస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకురావడంజరిగిందని,రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచడం కోసం వచ్చిన జీవోను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలమంతా సవరించలేదని వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్ కు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, గుర్తు చేశారు . రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ మీరా వెంకటేశ్వర్లు .సైదులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలి..



బిజెపి నాయకులు జిల్లా జనార్ధన్-

కోదాడ, ఆగస్టు 24 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు జిల్ల జనార్దన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వార్డులలో దోమలతో ప్రజలకు విష జ్వరాలు, అనేక అంటూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఖాళీ స్థలాలలో డ్రైనేజీలలో దోమలు చేరి వాటి వల్ల ప్రజల అనారోగ్యాలకు గురవుతున్నారని బిజెపి పట్టణ నాయకులు జిల్ల జనార్ధన్ అన్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ,అధికారులు చొరవ తీసుకొని అంటువ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ప్రజలు అనారోగ్యంతో పాటు వేల డబ్బులు హాస్పిటలకు వెచ్చించి తమ నిండు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఏ వార్డు పరిశీలించిన డ్రైనేజీలు, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని పిచ్చి మొక్కలతో మురుగు గుంటలతో దోమలు స్థావరాలు ఏర్పరచుకొని డెంగు లాంటి భయంకరమైన విష జ్వరాలు వస్తున్నాయని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు వారు తెలిపారు .మున్సిపల్ సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు తొలగించి దోమల మందు పిచికారి చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చూడాలని వారు కోరారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే బిజెపి పార్టీ ప్రజల తరఫున మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాస్ ,మునగాల శ్రీనివాస్ ,మల్లెబోయిన వెంకటేష్ బాబు యాదవ్, స్వామి నాగేశ్వరరావు, సంపెట భాగ్యరాజు, చలం వెంకటేష్, కుదుమూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డకు ఆసరాగా.. కళ్యాణ లక్ష్మి



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 24 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలంలో 105 మంది కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, అభివృద్ధిలోకి రావాలని కోరారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ కంటమయ్య, మండల పార్టీ అధ్యక్షులు ,దొంగరి గోవర్ధన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పాలకుర్తి రాజయ్య ఉప్పుల రాంబాబు పెద్ద బోయిన అజయ్ ,గుండ గాని సుధాకర్ మేనేని మాధవరావు, నరసయ్య , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



## మునిపల్లెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఒక యువకుడికి తీవ్ర గాయాలు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)24- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం మునిపల్లెలో శుక్రవారం ఇరువర్గాలు దాడి చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వర్గం కార్యకర్తలపై నాగేశ్వరరావు అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడిన మదన్మోహన్, శ్రీకాంత్ లను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం ఆసుపత్రికి చేరుకొని ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్యం అందించాలి - అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్



పార్వతీపురం, ఆగష్టు 24(నిజం చెపుతాం ప్రతినిధి) : విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు అందించాలని అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. సౌమ్యజాస్పిన్ తెలిపారు. కవిటిబద్ర కె.జి.బి.వి. బాలికల పాఠశాలను శుక్రవారం తనిఖీచేసారు. వసతిగృహంలో గల వసతులు, సమస్యలు గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వారికి కావలసిన వైద్యసేవలు అందించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కె.జి.బి.వి. బాలికల వసతిగృహం తనిఖీచేయడమైనదని తెలిపారు. వసతిగృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న బోజనం, హాస్టలువసతి, టాయిలెట్స్ తనిఖీ చేసారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు.

## పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలి



మండల విద్యాశాఖ అధికారి 1, సామల సింహాచలం

పార్వతీపురం ఆగష్టు 24,(నిజం చెపుతాం ప్రతినిధి) : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడాప్షన్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారి 1, సామల సింహాచలం ఉద్బోధించారు.శనివారం ఆయన బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా ప్రేరణ తరగతి నిర్వహించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే విద్యార్థుల కు మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకు ఇప్పటినుంచే కష్టపడి చదవాలని ఉద్బోధించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు చేపడుతున్నట్లు ఎంఈవో తెలిపారు.

## జిల్లాలో గ్రామ సభలు విజయవంతం



పార్వతీపురం, ఆగష్టు 24 (నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించి నట్లు జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గ్రామాల సర్వతోముఖాభి వృద్ధికి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 451 గ్రామ పంచాయతీలలో దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో జరిగిన స్వర్ణ గ్రామపంచాయతీ సభలలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకష్ణ, అధికారులు, ఇతర రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. గ్రామ సభ నిర్వహణకు ఏర్పాటు చేసిన గ్రామ కమిటీలు 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పన, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు ప్రతిపాదనలు చేసారని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులు, కొత్తగా ఫీడర్ కాలువ నిర్మించుటకు,కొత్త పంట కాలవ నిర్మాణం, రైతుల భూముల్లో ఫార్మ్ పాండ్ నిర్మాణం, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు, పండ్ల తోటలలో రింగు ట్రెంచుల నిర్మాణం, పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కందకాలు త్రవ్వడం వంటి పనులకు ప్రతిపాదనలు స్వీకరించడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ పనులకు తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

## మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)నిజం చెపుతాం న్యూస్.. ఆగష్టు 24..

రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లిలో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ నందు ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.చిన్నారులు చిన్ని కృష్ణ, గోపికల వేషాధారణతో చూపరులను ఆకట్టుకున్నారు.స్కూల్ ప్రాంగణం అంతా బృందావనం తలపించినట్లు పండుగ శోభతో నిండి పోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.... ప్రపంచానికి మహోన్నత భగవద్గీత అందించిన శ్రీకృష్ణ పరమాత్మ గురించి చిన్నారులకు బాల్యం నుండే తెలియజేసేలా ఇటువంటి కార్యక్రమం రూపొందించిన మోడరన్ అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి కృషి అభినందనీయం అన్నారు. మోడరన్ అధినేత లయిన్ జి. వి. రావు మాట్లాడుతూ...శ్రీకృష్ణ తత్త్వం ప్రపంచానికి దిక్సూచి అని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు.అకడమిక్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ... విద్యతో పాటు భారతదేశలో ఉన్న గొప్ప ఆధ్యాత్మిక విలువలు కూడా చిన్నారులకు చేరేలా ఇటువంటి కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు.


## గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ను కొనసాగించాలి: జక్కా రవీంద్రనాథ్




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)24- ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను కొనసాగించి గత ఐదేళ్లు ప్రజలకు విశిష్ట సేవలు అందించిన వాలంటీర్లను తిరిగి తీసుకోవాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ హుమాయూన్ బాషా కాంగ్రెస్ పార్టీ మద్దతు కోరుతూ జక్కా రవీంద్రనాథ్ ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా జక్క రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలవద్దకే చేర్చి, పాలనలో పారదర్శకతను పెంపొందించాలని రాష్ట్రవ్యాప్తంగా 15 వేల గ్రామ, వార్డు సచివాలయాలు అనుబంధంగా సుమారు 2 లక్షల 51 వేల మంది వాలంటీర్లను నియమించి వారి ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిష్పాక్షికంగా వ్యవస్థను నిర్మించిందని, రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు సంఘటనలతో వేలాది మందిని బలిచేయటం అన్యాయం అవుతుందని, ఈ ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ పై నిర్ణయం తీసుకోకపోవడంతో లక్షలాది వాలంటీర్ల జీవితాలు మీమాంసలో ఉన్నాయని, ఎన్నికల ముందు ఎన్డీయే కూటమి వాలంటీర్ వ్యవస్థను 10 వేల జీతం ఇచ్చి కొనసాగిస్తుందని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 4నెలలు దాటినా వీరి విషయంలో ఎటువంటి ప్రకటనా చేయకపోవటం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుందన్నారు. ఇక ఈ వ్యవస్థను తీసుకొచ్చిన వైసిపి ఇంతవరకు వీరికి జరుగుతున్న అన్యాయంపై స్పందించక పోవటం వారి దుర్మార్గపు వైఖరిని తెలుపుతుందని, తక్షణం వాలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించి, వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని ఇచ్చిన హామీ ప్రకారం 10 వేల జీతం అందించాలని, లేని పక్షంలో వాలంటీర్లతో కలసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పొన్నూరు అర్బన్ సీఐ గా రవి కిరణ్



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)24 ఆగస్టు

గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె రవి కిరణ్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సిఐ రవి కిరణ్ గుంటూరు రేంజ్ కార్యాలయం నుండి బదిలీపై పొన్నూరు అర్బన్ కు జిల్లా అధికారు లు బదిలీ చేసినట్లు ఆయన మీడియాకు తెలిపారు. అర్బన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది సహకారంతో కట్టడి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పొన్నూరు అర్బన్ ప్రజలకు పోలీసులు సహకరించాలని కోరారు. సిఐ రవికిరణ్ స్టేషన్ సిబ్బంది ఆహ్వానించి పుష్పగుచ్చాలు అందించారు.

## రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు



జీకే వీధి (ఆగస్టు 24) అల్లూరి జిల్లా

జి కే వీధి మండలంలో వ్యవసాయ రైతులకు 50% సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మధుసూదన్ రావు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్, ఇంప్లిమెంట్స్, పవర్ వేడర్స్, స్ప్రేయర్, పంపు సెట్లు వరి కోత యంత్రాలు , పవర్ టిల్లర్స్ ట్రాక్టర్స్ 2-వెడ్, మరియు 4-వెడ్,మొదలగు వ్యవసాయ యంత్ర పరికరాలు 50% సబ్సిడీ ద్వారా రైతులకు సరఫరా చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ట్రాక్టర్లు ను మోడల్స్ బట్టి రెండు లక్షల నుండి రెండు లక్షల 50 వేల వరకు వర్తిస్తుందన్నారు. పవర్ టీ ల్లర్స్కు లక్ష రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వబడుతుందన్నారు. మండలంలోని సన్న , చిన్న కారు రైతులు రైతు సేవ కేంద్రంలోద్వారా వ్యవసాయ ఉద్యోనవనం సహాయకులను, సంప్రదించి ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. రెండు, మూడు రోజుల్లో రాజ్మా సిక్కుళ్ళు, రైతు సేవా కేంద్రంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందని. మండల వ్యవసాయ అధికారి తెలపారు.

## పొన్నూరు నారాయణ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)24- ఆగస్టు




గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు,బెల్లం కలిపిన వెన్న,పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెట్టి ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహ%శీ% ను పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. అంతేకాకుండా పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని ‘ఉట్ల పండుగ’ లేదా ‘ఉట్ల తిరునాళ్ళు’ అని పిలుస్తారని కృష్ణాష్టమి పండుగ యొక్క విశిష్టతని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు రాదాకృష్ణ వేశాదారుణాలో అందరిని అలరించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు వారి యొక్క నృత్యాలు, పాటలతో అలరిస్తూ ఉట్టి కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కే శ్రీను మేడం ( ఆర్ ఎస్ టి), ప్రిన్సిపల్ భార్గవి దేవి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచం మీకోసం ఎదురు చూస్తోంది

- సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం నరసింహ
- వేడుకగా విజ్ఞాన్స్ వర్సిటీ 12వ స్నాతకోత్సవం.
- 1539 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం.
- 60 మంది విద్యార్థులకు బంగారు పతకాలు
- ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లు




హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వర రావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వర రావు (కోటి)లకు గౌరవ డాక్టరేట్‌లు.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)24- ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు ప్రపంచం విభిన్న నైపుణ్యాలు కలిగిన విద్యార్థుల కోసం ఎదురుచూస్తోందని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం నరసింహ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 12వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ల విజయాన్ని జరుపుకోవడానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు రావడం చాలా గర్వంగా మరియు ఆనందంగా ఉందన్నారు. మీరు డిగ్రీ పట్టాలతో అకాడెమియా సరిహద్దులను దాటి అడుగు పెట్టినప్పుడు.. వాస్తవ ప్రపంచం కొత్త సవాళ్లను అందిస్తుందని, అవి మీ విద్య యొక్క సామర్థ్యాన్ని పరీక్షించే క్షణాలుగా మిగులుతాయన్నారు. అదే విధంగా మీకు మద్దతునిచ్చిన మీ కుటుంబం, మీ మార్గదర్శకులు మరియు మీ తోటివారికి మీ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఇంజనీర్ అవ్వడం అంటే చిన్న విషయం కాదన్నారు. మీరు ఎప్పుడు యథాతథ స్థితిని ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. మన జీవితంలోని ప్రతి అంశం లోతైన విప్లవానికి లోనవుతోందన్నారు. ప్రతి మూలలో కొత్త ఆవిష్కరణలు వేళ్లానుకుంటున్నాయి. మనం ఈ కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు సమాజంలోని వివిధ రంగాలలో సంభవించే విశేషమైన మార్పులను మనం అభినందించాలి. ఉత్సుకత ఎక్కడికి దారితీస్తుందో.. దాన్ని అన్వేషించండి. ఈ అన్వేషణకు భారతదేశం కంటే మెరుగైన ప్రదేశం మరొకటి లేదని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు కొత్తగా ఆవిష్కరించు కోవాలన్నారు. కొత్త పద్ధతులను అనుసరించడం వల్ల మరింత సులువుగా లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎప్పటి మాదిరిగానే మూస ధోరణిలో వెళ్లకుండా మార్పును స్వాగతించాలన్నారు

12వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరి రావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వర రావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వర రావు (కోటి) లకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేసింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కొత్త తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం - 2024 మార్పు చేర్పులపై ప్రక్షాళన





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి బ్యూరో 25 ఆగస్టు (నిజం న్యూస్) : తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో చేయాల్సిన మార్పు చేర్పుల పై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలు అన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ.డి. ఒ.సి) సమావేశ మందిరంలో కొత్త (ఆర్. ఒ.ఆర్ బిల్లు - 2024) తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం - 2024 పై సలహాలు సూచనలు చేసేందుకు న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూహక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో పొందుపరచిన అంశాలు ఎంటి, ధరణి పోర్టల్ లో ఉన్న అంశాలు ఎంటి, 2020 లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్తగా చట్టం చేయాల్సినవవసరం ఏమొచ్చింది అనే అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భువని సునీల్ కూలంకషంగా విడమరచి వివరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీల్ మాట్లాడుతూ 1936 నుండి ఇప్పటి వరకు (6) భూ చట్టాలను తీసుకురావడం జరిగిందని, 2020 లో తెచ్చిన ధరణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చి పడ్డాయని అన్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి పార్ట్ బి లో చేరిపోయిందని, భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారుల వద్ద ఎలాంటి అధికారం లేకుండా పోయిందన్నారు. అన్ని సమస్యలకూ ట్రిబ్యునల్ ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. 2024 చట్టం ద్వారా వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయేతర భూమికి సైతం హక్కుల రికార్డు అందజేసే వీలు కల్పించిందన్నారు. (20) సెక్షన్ లలో రూపొందించిన కొత్త చట్టం పాత చట్టాల్లో ఉన్న మంచి విషయాలను ప్రాతిపదికగా చేసుకొని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమస్యలు లేకుండా తమ భూమికి సంబంధించిన భూహక్కుల రికార్డు తయారు కావడం, అదేవిధంగా భూహక్కులు మారినప్పుడు సమస్యలు లేకుండా న్యాయబద్ధంగా రికార్డులు మారడం కొత్త చట్టంలో ప్రధాన అంశాలుగా తెలియజేశారు. ధరణి సవరణకు సైతం ఈ చట్టంలో అవకాశం కల్పిస్తుందన్నారు. సెక్షన్ -4 ప్రకారం పార్ట్ బి లో ఉన్న వాటిని సైతం మార్పులు చేసుకోవచ్చని చెప్పారు.ఆధార్ కార్డు మాదిరి ప్రతి భూకమతానికి ముందుగా తాత్కాలిక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, సమగ్ర సర్వే తర్వాత శాశ్వత భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. మ్యూటేశ్ విషయంలో 18 రకాలుగా భూ బదలాయింపు జరిగేందుకు అవకాశం ఉందని మ్యూటేశన్ సమయంలో రెవెన్యూ అధికారుల ద్వారా విచారణ చేసి గడువులోగా మ్యూటేశన్ చేయడం కొత్త చట్టంలో నిర్దేశించడం జరిగిందన్నారు. భూమి అమ్మకం కొనుగోలు సమయంలో ఏదైనా అన్యాయం జరుగుతుందని సదరు వ్యక్తి భావిస్తే మ్యూటేశన్ కాకుండా ఆపే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించడం జరిగిందన్నారు. సాదా బైనామాలను సైతం క్రమబద్ధీకరించేందుకు కొత్త చట్టంలో అవకాశం కలించడం జరిగిందన్నారు. రికార్డుల సవరణకు, చిన్న చిన్న తప్పులను సవరించుకునేందుకు కోర్టుకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారులకు అప్పీల్ చేసుకునే సదుపాయం కొత్త చట్టంలో అవకాశం కల్పించిందన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో ఇంకా మెరుగైన విషయాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాల పై సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సదస్సుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ, ఉపాధ్యాయ ఉద్యోగులను రిటైర్డు ఉద్యోగులను కోరారు. చాల మంది తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ధరణి లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. సహజ సిద్ధమైన భూమి పై హక్కులను కల్పించేందుకు 1853లో అప్పటి నవాబు సాలార్జన్ సర్వే చేసి భూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరెస్ట్ చేత సర్వే చేయించి చైనా సిల్క్ బట్ట పై నక్షా ముద్రించడం జరిగిందన్నారు. గ్రామాల్లో భూ రికార్డులను కాపాడటానికి అధికారి ఉండాలని సూచించారు త్వరలో కవులు రైతులకు న్యాయం చేయడానికి కవులు చట్టం రాబోతుందని తెలియజేశారు.భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రోహిబిటెడ్ జాబితాలో చేరాయని వాపోయారు. గ్రామాల్లో దేవాలయ భూముల చాలా ఉన్నాయని వాటికి సైతం భూ హక్కులు కల్పించే విధంగా చట్టంలో అవకాశం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి తిరిగి తీసుకోడానికి హైడ్రా కమిటీ జిల్లాలలో సైతం రాబోతుందన్నారు. కొత్త చట్టంలో ఏమైనా మార్పులు చేర్పులకు సలహాలు ఇస్తే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ధరణిలో చిన్న తప్పు జరిగితే సరి చేసుకోడానికి వీలు లేకుండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం తీసుకువచ్చిన ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి తర్వాత చట్టం రూపొందిస్తుందన్నారు. మొన్న రైతుభరోసా, నేడు భూ హక్కుల చట్టం పై ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకుంటుందన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరూ తమ భూమి సంబంధించిన హక్కులు ఏ విధంగా పొందవచ్చు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే రైతులు మోసపోకుండా ఉంటారన్నారు. చట్టాన్ని మంచి కొరకు ఉపయోగించాలి తప్ప చెడు కొరకు ఉపయోగించవద్దని ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే శిక్షలు పడే విధంగా చట్టంలో ఉండాలన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలను రూపొందించడంలోప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ఏజెన్సీల అవగాహన లోపం వల్ల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిందని అన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని చెప్పారు. ఇలాంటి విచారణ లేకుండా రాత్రికి రాత్రి ప్రభుత్వ భూమి పట్టాభూమిగా ను పట్టా భూమి ప్రభుత్వం మార్చారని విమర్శించారు. ధరణిలో సమస్యలు వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనేది లేదని గుర్తు చేశారు. ప్రజల భూ సమస్యలు తొలగించి శాశ్వత పరిష్కారానికి కొత్త భూ హక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి. సెక్షన్ సుపరిన్డెంట్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధులు, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలి



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం చెబుతాం) ఆగస్టు 24 తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు నిర్దిష్టమైన హామీలు ఇవ్వాలని బి ఎం ఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కగారు సింగరేణి బొగ్గు గనుల పర్యటనకై సోమవారం రోజున శ్రీరాంపూర్ ఏరియా కు వస్తున్న శుభవేళ వారికి హార్దిక స్వాగతం తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు భాగస్వాములైన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసి యూనియన్ మరియు ఐ ఎన్ టి యు సి యూనియన్లు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారితో లాభాల్లో వాటాను కార్మికులకు వెంటనే చెల్లించేలా ప్రకటన చేయించాలన్నారు.సొంతింటి పథకము అమలుకు యాజమాన్యానికి ఆదేశాలు ఇప్పించాలన్నారు సింగరేణి ఆర్థిక పరిపుష్టికి 29 వేల కోట్ల ప్రభుత్వ బకాయిలు వెంటనే చెల్లించేలా కార్మికుల సమక్షంలో ప్రకటించాలన్నారు.సింగరేణి రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్న టాక్స్ నుండి పెరిక్స్ పైన ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు చెల్లింప చేయిస్తామని సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఐఎన్టీయూసీ యూనియన్ ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రితో పెరిక్స్ పైన ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ కార్మికులకు చెల్లించేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇప్పించాలన్నారు.సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సోలార్ పవర్ ప్లాంట్లలో సింగరేణి అధికారులు తప్ప పర్మనెంట్ కార్మికులకు గాని ఉద్యోగులకు గాని ఒక్కరికి కూడా విధులు కల్పించలేదు. అర్హత కలిగిన కార్మికులకు ఉద్యోగులకు విధులు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.సింగరేణి భవిష్యత్తు కొరకు మరియు కార్మికుల సంక్షేమం సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన హామీలు అమలయ్యేలా ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారిచే యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయించి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు

## ఆల్ఫోర్స్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




మంచిర్యాల (నిజం చెబుతాం) ఆగస్టు24 మంచిర్యాల పట్టణంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో పండుగల సంస్కృతిని ప్రతిబింబిస్తూ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు శనివారం నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు చిన్నపిల్లలందరూ గోపికల వేషధారణలో ముద్దు ముద్దు మాటలతో చూపరులను ఆకర్షించారు సాంస్కృతిక కార్యకలాపాలతో ఆటల పాటలతో దశావతారాల ప్రదర్శన కన్నులకు కట్టినట్లు ప్రదర్శించినారు చిన్నారులు సందడి చేశారు భగవద్గీత పాఠనం చేయించారు సాంప్రదాయలలో భాగంగా కోలాటం మరియుఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహభరితంగా చేపట్టారు స్వీట్స్ పంపిణీ చేశారు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నది అని వివరించారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## డీసీసీబీ నూతన చైర్మన్ గా విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నిక




దేవరకద్ర ఆగస్టు 24 నిజం న్యూస్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన చైర్మన్ గా వనపర్తి జిల్లాకు చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికైన చైర్మన్ కు ఎన్నికల నిర్వహణ అధికారి టైటస్ పాల్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు,డైరక్టర్లు నూతనంగా ఎన్నికైన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ%ా% అందరి సహకారంతో రైతు సంక్షేమానికి కృషి చేస్తూ బ్యాంక్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మేఘా రెడ్డి, డాక్టర్ పర్నికా రెడ్డి, జీఎంఆర్, అనిరుధ్ రెడ్డి, మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి వెల్దండ ఆగస్ట్ 24 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం పరిధిలోని రాచూరు గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ కమిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపల్లి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఞ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య, మాజీ సర్పంచ్ పర్వతాలు, పూరి రమేష్ ,బిఆర్ఎస్ నాయకులు రాధా కిషన్ గౌడ్ ,నల్లాల కృష్ణయ్య, గుత్తి బాలకృష్ణ, రామార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాధ గుట్టపైన భక్తులకు అన్నదాన కార్యక్రమం



వనపర్తి బ్యూరో 25 ఆగస్టు (నిజం న్యూస్) : శ్రావణ మాసం శ్రావణ మూడో శనివారం శ్రీ తిరుమలనాథ గుట్ట పైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం వనపర్తి పట్టణ బిజెపిఅధ్యక్షుడు బచ్చురామ ఆధ్వర్యంలో అన్నదాత తోట శ్రీనివాసరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది మధు విజయాల్ పొంగలి దాత చేయడం జరిగింది. ఈ కార్యక్రమము ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా వనపర్తి మండల రూలర్ ఎస్సై జలంధర్ రెడ్డి గారు చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభంచారు దాదాపు 2000 ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ వనపర్తి జిల్లా చరిత్ర గల శ్రీశ్రీ తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఎన్నో దపాలుగా ఇక్కడ ఎమ్మెల్యే గారికి వినతి చేయడం జరిగింది. మరి వారు స్పందించి రెండు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి నివేదికకు పంపడం జరిగింది త్వరలో పర్యాటకంగా ప్రకటించి దాని అభివృద్ధి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ వనపర్తి నాయకులు కమిషనర్ కానీ చైర్మన్ గాని కనీస వసతులు తిరుమలాయగుట్టపై ప్రజలకు దాహం తీర్చే పరిస్థితి కూడా కనబడుటలేదు చుట్టుముట్టు గ్రామాలు వేలమంది జనం వస్తుంటే కనీసం కనీస వసతులు ప్రభుత్వం వారు కూడా చేయడం జరగలే ప్రజలు ఎన్నో కష్టాలు పడి పాదయాత్ర చేస్తూదేవుని నమ్మకం పైన వచ్చి పాదయాత్రతో వస్తున్నారు వారికి కనీస వసతులు కూడా ప్రభుత్వం సమకూర్చలేదు మరి అదే విధంగా నాయకులు స్పందించినాలుగో శనివారం నాడు పెద్ద ఎత్తున వనపర్తి తిరుమలయ్య గుట్ట ప్రజలు వారి కోరికలు తీర్చుకోవడానికి వస్తుంటారు కాబట్టి ఇప్పటికైనా నాలుగో వారం ప్రజలకు కనీస వసతులు నీళ్లు మంచినీటి వసతి మూత్రశాలలు ఏర్పాటు చేయాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ పుష్ప వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ అరవింద్ ఎస్సీ మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షుడు చాణిక్య మధు పాల్గొన్నారు

## దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నిజం న్యూస్) నారాయణపేట మండలం జలాల్పూర్ గ్రామంలో గురువారం రామలింగప్ప ముదిరాజ్ పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం సత్యనారాయణ కూడలి వద్ద జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జలాల్పూర్ గ్రామంలో గురువారం రామలింగప్ప ముదిరాజ్ పై దాడిని ఖండించారు. 35 సంవత్సరాల క్రితం రామలింగప్ప కుటుంబీకులు అగ్రవర్ణాల వారి దగ్గర భూమి కొన్నా రన్నారు. వారు 10 సంవత్సరాల క్రితం కర్ణాటకలో కోర్టును ఆశ్రయించారు. అట్టి కేసు రామలింగప్ప ముదిరాజ్ కు అనుకూలంగా తీర్పు రానున్నదని తెలుసుకున్నారు. గురువారం రామలింగప్ప ముదిరాజ్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తుండగా నారాయణరెడ్డి, అక్షిత్ రెడ్డి, లక్ష్మి, అఖిలేష్ రెడ్డిలు రామ లింగప్ప పై దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టారన్నారు. అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు దాడి నుంచి రామలింగాపురం రక్షించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమించడంతో వైద్యులు రామలింగా పను మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించరన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామన్నారు. ఇట్టి దాడి విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుంటిమారి నర్సింలు కోనంగేరి హనుమంతు లక్ష్మీకాంత్ అప్పిరెడ్డిపల్లి రాము పళ్ళ రఘు పోషల్ రాజేష్ గొడుగు లక్ష్మణ్, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, ( నిజం న్యూస్ ) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా రామంతపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ ను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ నియమించడం జరిగింది, ఈ సందర్భంగా గరిక సుధాకర్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు, బీసీలకు న్యాయం జరిగేలా, ప్రతి ఒక్క ఉద్యమ నాయకులకు కూడా సహకరిస్తారని అన్నారు,

## బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరు - కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 24 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-రాజకీయ లబ్ధి కోసమే రైతుల ధర్నాల పేరుతో.బి.ఆర్.ఎస్ పార్టీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నాయణరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ శనివారం విమర్శించారు పది సంవత్సరాలు రైతులను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు వారిపై ధర్నాలు.రాస్తారోకోలు పేరిట నీరు కారుస్తున్నరాని అన్నారు రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీని కల్పించిన రైతు బంధావుడు సీఎం రేవంత్ రెడ్డి పై అనవసరమైన ఆరోపణలను కల్వకుర్తి లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ .మాజీ మంత్రి కే.టి.ఆర్ చేవెళ్లలో ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ప్రజలకు,రైతులకు వాస్తవాలు ఏమిటో బాగా తెలుసునని చెప్పారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించి బి.ఆర్.ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు.

## కొత్త ఆర్వోఆర్ చట్టం సలహాలకు గడువును పెంచాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 24 (నిజం న్యూస్) కొత్త ఆర్వో ఆర్ చట్టం బిల్లులో సలహాలు సూచనల కొరకు గడువును పొడిగించాలని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ధరణి స్థానంలో తీసుకురాబోతున్న కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని సరైన రూపంలో రైతులు భూహక్కుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను మరింత జటిలం చేయకుండా ఉండాలంటే వారికి శాశ్వత ప్రయోజనం చేకూరాలంటే బిల్లులో రూపొందించిన నియమ నిబంధనలను ప్రజలంతా ప్రజలకు మరింత వివరంగా తెలుసుకోవడానికి వివిధ రంగాల నిష్ణాతుల రైతు సంఘాల సలహాలను తీసుకోవడానికి ఉద్దేశించబడిన సమయం రేపటిలోగా ముగుస్తున్నందున దానిని మరింత ముందుకు పొడిగించాలన్నారు.డ్రాఫ్ట్ బిల్లులోని లోపాలను, సందిగ్ధకరంగా ఉన్న పదజాలాలను, మరింత స్పష్టంగా రూపొందించడానికి గాను, ప్రజల్లోకి రైతు సమూహాల్లోకి మేధావుల దృష్టికి తీసుకొని పోవడానికి మరింత సమయం కేటాయించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ సమయాన్ని మరింత ముందుకు పొడిగించి ప్రచార మాధ్యమాల ద్వారా రాతపూర్వక నోటీసుల ద్వారా పంపించి స్వీకరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షాల సలహాలను గాని రైతు సమూహాల సమస్యల ను తీసుకున్నట్టుగా లేదన్నారు. గడువు పొడిగించి పై బిల్లు ప్రతులను విరివిగా ప్రచారం చేసి న్యాయవాదులు ధరణి బాధితుల తరఫున సలహాలు స్వీకరించాలని కోరారు. కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రికార్డులు నమోదు మార్పిడి ప్రక్రియలకు గాను సంబంధిత అధికారులను బాధ్యులుగా చేయకపోవడం అనేది ప్రధాన లోపంగా ఉన్నదనీ అన్నారు. తగు విచారణ చేసి భూ వివరాల హక్కుల నమోదు ప్రక్రియకు, చేసిన అధికారులను పూర్తి బాధ్యత వహించే విధంగా తగు నిబంధనలు చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# అంగన్ వాడి లో పిల్లల సంఖ్య పెంచాలి

చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 24(నిజం న్యూస్ ) అంగన్వాడీ కేంద్రల లో చిన్నారుల సంఖ్య పెంచాలి అని నర్సంపేట ఐసీడీస్ సి డి పి వో మధురిమ అన్నారు చెన్నరావు పేట్ నెక్కొండ మండలాల్లోని అంగన్వాడీ టీచర్ ల తో శుక్రవారం సమావేశాన్న నిర్వహించారు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను టీచర్లు ఆయాలు సమర్ధవంతంగా నిర్వహించలన్నారు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య పెంచలన్నారు చిన్నారులకు బాలింతలకు తల్లులకు విధిగా పౌష్టికహారం అందించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశం లో చెన్న రావుపేట ఎంపీడీఓ శ్రీవాణి నర్సంపేట ఏ సి డి పి ఓ హేమలత ఐసీడీఎస్ సూపర్వైజర్లు రాధా పారిజాతం భాగ్య నజీమా హేమలత పోషణ్ అభియాన్లు శ్రీలత అనిత పాల్గొన్నారు

# సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి




రామగుండం ఆగస్టు 24, నిజం న్యూస్. బాధితులకు పోలీస్ స్టేషన్ కి వెళ్తే సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి,పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలోని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ప్రకాష్ ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ , ఎస్ఐ సుగణాకర్ ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మతిభ్రమించి మాట్లాడుతున్నాడు మహంకాళి స్వామి

రామగుండం ఆగస్టు 24, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియాలోని, పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 కోట్ల, రూపాయలతో.. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే మతిభ్రమించి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 29వ డివిజన్ కార్పోరేటర్ మహంకాళి స్వామి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... గతంలో మాజీ ఎమ్మెల్యే చేసిన దందాలతో ప్రజలు ఇంటికి పరిమితం చేశారని ఆరోపించారు.

# నరసింహుల పల్లె గ్రామంలో.. దివ్యాంగులకు సబ్సిడీ బస్సు పాసుల పంపిణీ



రామగుండం ఆగస్టు 24, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: నరసింహులపల్లి గ్రామంలో.. శనివారం రోజున, దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాసుల మేళా.. నిర్వహించారు. గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం, గ్రామ సెక్రెటరీ గీతాంజలి, ఈ కార్యక్రమానికి హాజరై దివ్యాంగులకు సబ్సిడీ బస్సు పాసులను పంపిణీ చేశారు.ఆర్టీసీ బస్సులలో ప్రజలకు సురక్షిత ప్రయాణం అందజేస్తున్నామని, సబ్సిడీతో కూడిన బస్సు పాసులను వినియోగించుకోవాలని, డిపో మేనేజర్ నాగభూషణం కోరారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ రెడ్డి, ఆర్టీసీ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తొర్రూరు ఆగస్టు 24 (నిజం న్యూస్) డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. కృష్ణునికి పూజ అలాగే విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉట్టి కొట్టే విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కృష్ణుని జీవితం అతని బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు నృత్యం ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించండి

**- ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే**



రామగుండం ఆగస్టు 24, నిజం న్యూస్.కోల్ బెల్ట్ ప్రాంతమైన రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ కోరారు.ఈమేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మర్యాదపూర్వకంగా కలిసి,రామగుండం ప్రాంతంలోని వైద్య సేవలపై చర్చ జరిపారు.అలాగే ఈ ప్రాంతంలో చాలావరకు బీద ప్రజలు ఉన్నారని వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే గోదావరిఖని ఆస్పత్రిలో.. కొత్తల్యాబ్, డయోగ్న స్టిక్ సెంటర్, ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలని మరింత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అలాగే డాక్టర్ల సంఖ్య పెంచి సిబ్బంది కొరత లేకుండా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. దీనికిగాను దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు,ఎం ఎస్ రాజ్ ఠాగూర్ తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో అధిక మెజారిటీతో చెరుకుపల్లి నరేందర్ ని గెలిపిద్దాం



బయ్యారం:ఆగష్టు. 24(నిజం చెపుతాం)నేటి యువతకు ఆదర్శం, మంచి వ్యక్తి చెరుకుపల్లి నరేందర్ ప్రాతినిధ్యం వహించేందుకు రాజకీయలలోనికి మీ ముందుకు మీ ఆశీస్సులతో రాబోతున్నాడు%ౌ%అతను మాస్టర్ అఫ్ బిజినెస్ అప్లికేషన్ స్టడీస్‌లో పట్టా పొంది ఒక చిత్తశుద్ధి ఉన్న రాజకీయ యువ నాయకుడిగా ఎదగాలని,సామాన్యుల పక్షాన వారి సమస్యలపై గట్టిగా పోరాడాలని.పేదలు, బడుగు బలహీన వర్గాల వారు, రైతులు, మహిళలు,అణగారిన వర్గాల వారికి మరింత దగ్గరగా ఉండాలని అతని ఆలోచన.బయ్యారం మండలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పిలుపులో భాగంగా ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా చెరుకుపల్లి నరేందర్ పోటీ చేస్తున్నారు,మంచి నాయకత్వం లక్షణాలు కలిగిన నరేందర్ మీ అమూల్యమైన ఓటు సీరియల్ నెంబర్ 7 పై నొక్కి అఖండ మెజారిటీతో గెలిపించాలని ,కాంగ్రెసు నాయకులను మండల యువతను నరేందర్ కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషించింది యువతేనని నేడు నిర్వహిస్తున్న ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యువతకు అద్భుతమైన అవకాశం వచ్చింది.ఆ అవకాశాన్ని అందిపుచ్చుకొని విజయం సాధించి అంచలంచలుగా ఎదగాలని,అలాగే యువత రాష్ట్రానికి,దేశానికి సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీ కీర్తి ప్రతిష్టలు పెంచాలని అయన కోరారు. నాపై నమ్మకం ఉంచి ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని,పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వదులుకోదని వారికి తగిన గుర్తింపు ఏదో ఒక దశలో కల్పిస్తూనే ఉంటుందని తెలియజేశారు. మన దేశం యువ భారతదేశం. దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా యువకులే ఉన్నారని నేడు యువత ఉద్యోగ పరంగా వృత్తిపరంగా, అనేక సమస్యలు ఎదుర్కొంటుందని ఆ సమస్యలను, పరిష్కార దిశగా కృషి చేస్తానని వారన్నారు,యువత పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ ఓటింగ్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్




రామగుండం ఆగస్టు 24, నిజం న్యూస్. రామగుండం జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, లతో కలిసి పాల్గొన్నారు. రామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ ఆసుపత్రి ద్వారా.. ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు,ప్రస్తుత ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ,సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందించే నాణ్యమైన వైద్యంతో పాటు,వారితో సిబ్బంది ప్రవర్తన తీరు కూడా ముఖ్యమని అన్నారు. పారిశుధ్య అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,దానికి అనుగుణంగా ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రి సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ రీన్నోవేషన్,లేబర్ రూమ్ విస్తరణ, పేషెంట్ రూముల,విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు సంబంధిత వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందే దిశగా వైద్యులు,స్టాఫ్ నర్సులు,ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చాలా వరకు మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పారిశుధ్య కాంట్రాక్టర్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ.. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులతో ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్యంలో గణనీయమైన మార్పు రాని పక్షంలో అవసరమైతే కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తించే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోగులతో,వారి సహాయకులతో సిబ్బంది ఓపికతో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పనితీరును ప్రతి వారం రివ్యూ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రామగుండం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని,వచ్చే జులై నాటికి ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనరల్ ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ దయాల్ సింగ్ ప్రజా ప్రతినిధులు, సమంత వైద్యాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి కి చందన అభిషేకాలు మరియు అష్టోత్తర పూజలు నిర్వహించిన గ్రామ భక్తులు

**- మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం**



మహాదేవపూర్ (భూపాలపల్లి) ఆగస్టు 24 (నిజం చెపుతాం న్యూస్)శనివారం శ్రావణమాసం పురస్కరించుకొని, సూరారం శ్రీ శివ కేశవ స్వామి దేవాలయం లో, ఆంజనేయ స్వామి కి చందన, అభిషేకాలు మరియు అష్టోత్తర పూజలు, ఆలయ అర్చకులు సత్యనారాయణ నిర్వహించారు. ఈ పూజలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చందన అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే బొమ్మ పూర్ లోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో, సూరారం హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, నిర్వహించారు. మరియు వచ్చినా భక్తులకు సూరారం ఆలయ అర్చకులు సత్యనారాయణ అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వారధి ఫౌండేషన్ మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు




చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 24(నిజం న్యూస్ )ఉపన్యాస పోటీలో విజేతలుగా ....%=%.వర్షిత,ఎం.సింధూజ కేజీబీవీ పాఠశాల.వ్యాసరచన పోటీలో విజేతలుగా......డి.అక్షిత.ఏ.సాత్వికహైస్కూల్ ఉప్పరపెల్లివారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చెన్నారావుపేట మండల స్థాయి పోటీలను ఈరోజు మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించినట్లు ఎం ఎన్ ఓ సరళ తెలిపారుచెన్నారావుపేట మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 14 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో, ఆరుగురు విద్యార్థులు ఉపన్యాస పోటీలలో పాల్గొన్నట్లు సరళ తెలిపారు.విద్యార్థులకు ఆంగ్లంలోనే పోటీలు నిర్వహించారు. గ్రూపులుగా విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఒక్కో గ్రూపులో 2-3 విద్యార్థులకు అనుమతి ఇచ్చారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయిలో ఈనెల 28వ తేదీ పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందిన వారికిఒక్కో అంశంలో ప్రథమ బహుమతి రూ.36 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.27 వేలు లభిస్తాయని తెలిపారు.మండల స్థాయి వ్యాసరచన 'ద రోల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ పావర్టి ఎరాడికేషన్' మరియు 'డెమోక్రసీ యాస్ ఏ టూల్ టు డెవలప్మెంట్' అను అంశాలపై నిర్వహించారు. టెక్నికల్ స్కిల్స్ ఆర్ మోర్ ఇంపార్టెంట్ దెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఎంప్లాయ్మెంట్, గర్ల్స్ అండ్ బాయ్స్ ఆర్ ఈక్వల్ అండ్ మస్ట్ బి ట్రీట్ ఈక్వాలిటీ అను అంశం పైన జట్టు వారిగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, జి సుందర్, టి రజిని, సిహెచ్ హరి, డి అశోక్, అనుపమ, వి శంకర్ మరియు సిఆర్పిలు సంపత్, స్వామి ,బాలు,,శిల్ప,హేమలతఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న, అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పణ



తొర్రూరు ఆగస్టు 24(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో ఈరోజు తొర్రూరు లో స్థానిక తహశీల్దార్ గార్కి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్బంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పోరేషన్ మరియు ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను మోసగించిన రాష్ట్ర ప్రభుత్వం




**- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

తోరూర్ ఆగస్టు 24 (నిజం న్యూస్) రాష్ట్రంలో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు మినీ టీచర్స్ వేతనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసగించిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సంపూర్ణ, డి.స్నేహబిందు లు విమర్శించారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగిన తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ కమిటీ సమావేశం గండి శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ గత ప్రభుత్వం జారీ చేసిన జివోలకు వ్యతిరేకంగా 24 రోజులపాటు సమ్మె నిర్వహించిన ఫలితంగా అంగన్ టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించడంతో పాటు మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మార్చే అంశాలపై నిర్దిష్టమైన హామీలు పొందాకే సమ్మె విరమించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవరించి కొత్త జీవోలను విడుదల చేసి అంగన్వాడీలకు న్యాయం చేస్తామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్వయంగా ప్రకటించారని, అంగన్వాడీల ధర్నా సందర్భంగా ఐసిడిఎస్ డైరెక్టర్ కూడా స్పష్టమైన హామీ ఇచ్చి నేడు మాత్రం బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఆధారంగా రిటైర్మెంట్ అయ్యే టీచర్లకు లక్ష రూపాయలు ఆయాలకు యాభై వేలు బ్యాంక్ అకౌంట్ లల్లో జమ చేయడం మరియు మినీ టీచర్లకు మెయిన్ టీచర్ వేతనాలు కాకుండా మినీ వేతనాలు మాత్రమే జమ చేయడం చూస్తుంటే అంగన్వాడీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించినట్లు స్పష్టంగా అర్థమవుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీవో స్థానంలో కొత్త జీవో జారీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మీని టీచర్లకు మెయిన్ టీచర్ల వేతనాలను బకాయిలతో సహా విడుదల చేయాలని లేనియెడల అంగన్వాడీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీను అంగన్వాడి యూనియన్ (సిఐటియు) నాయకురాళ్ళు పసుల స్వరూప, సుకన్య, మంజుల, ఝాన్సీ, వీరలక్ష్మి, యాకలక్ష్మి, సంధ్యారాణి, సాంబలక్ష్మి, శారద, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**- పాఠశాల డైరెక్టర్ మహ్మద్ యాకుబ్ పాషా**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 24(నిజం న్యూస్ )హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. అలాంటి కృష్ణాష్టమిని నర్సంపేట పట్టణం లో ఉన్న ఎం ఎం మాస్టర్స్ హై స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు. బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు.

# రైజింగ్ స్టార్, లిటిల్ చాలెంజర్స్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు









మహాదేవపూర్(భూపాలపల్లి) ఆగస్టు 24 (నిజం చెపుతాం న్యూస్) మహదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ స్కూల్, మరియు సూరారం గ్రామంలోని లిటిల్ చాలెంజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా, శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని, ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. కృష్ణుని, గోపికల వేషధారణ, నృత్య ప్రదర్శనలు, ఉట్టి కొట్టే విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి సంబరాలు, రైజింగ్ స్టార్ మరియు లిటిల్ ఛాలెంజ్ స్కూల్లో అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మంజుల మరియు టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవజాతశిశువులకు ఎంతగానో ఉపయోగపడ్తున్న 108 నియోనేటల్ అంబులెన్స్




జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 24: తెలంగాణ మొత్తం లో నవజాత శిశువులకు కొరకు ప్రత్యేకంగా చేపట్టిన 108 నయోనేటల్ అంబులేన్స్ సర్వీస్ ఇప్పటి వరకు ఎంతగానో, ఎంతో మంది చిన్న పిల్లల క్షేమాన్ని అందించింది అని భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ అన్నారు. ఇది అందరి కొరకు నియోనేటల్ అంబులెన్సు సర్వీసు భూపాలపల్లి జిల్లాలో గత సంవత్సరం ఆగస్టు నెలలో 100 పడకల ఎమ్సిహెచ్ హాస్పిటల్ నందు సేవలను ప్రారంభించడం జరిగింది. ఈ అంబులెన్సు సర్వీస్ పుట్టిన పిల్లలకు ఏదైనా ఏమర్జెన్సీ అనగా శ్వాస, బరువు తక్కువ, నెలలు నిండాకుండా పుట్టిన పిల్లలను రిఫర్ చేస్తున్న ఆసుపత్రి వైద్యుల సలహా మేరకు ఏ హాస్పిటల్స్ కు అయినా రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ అంబులెన్సులో నూతనమైన వెంటిలేటర్, ఏఈడి, సిరంజి పుంపు, ఇన్ఫ్యూజన్ పంప్, సక్షన్ ఆపరేటర్, ఆక్సిజన్,డిజిటల్ మానిటర్, పిల్లలకు ఎంతో అవసరమైన వామర్ సహాయంతో పిల్లలను పెద్ద హాస్పిటల్ కు అంబులెన్స్ లో నైపుణ్యం కలిగిన ఏమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్, కాల్ సెంటర్ లో ఎంతో అనుభవం కలిగిన ఈఆర్సిపి డాక్టర్ ల సూచనలతో తగిన విదంగా ట్రీట్మెంట్ అందిస్తూ తీసుకెళ్లడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఇందులో 386 ఏమర్జెన్సీ కేసులను భూపాలపల్లి, యంజీయం, మరియు 10 కేసులకు పైగా నిల్లోఫార్ హైదరాబాద్ కు షిఫ్ట్ చేయడం జరిగింది. భూపాలపల్లి జిల్లా 108 సేవల పర్యవేక్షణకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్ మరియు భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తెలియజేయడం జరిగింది. ఈ సేవలను అందిస్తున్నందుకు ఎంతగానో గర్వంగా ఉంది, అందరి ఆరోగ్య రక్షణే మా లక్ష్యం అని జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ అన్నారు.

# సెంట్రల్ లైటింగ్ సిస్టం లైట్లు అమర్చుతున్న మున్సిపాలిటీ విద్యుత్ సిబ్బం ది




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,( నిజం న్యూస్). వ ం ఎ ా బ ా బ ా బ ా ద్ పట్టణంలో,సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోరాటంతో ఎట్టికేలకు కోర్టు నుండి , మూడు కోట్ల సెంటర్, మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం లైట్లు అమర్చుకున్న మున్సిపాలిటీ విద్యుత్సిబ్బంది.మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లలో ముఖ్యంగా కోర్టు నుండి, మూడు కోట్ల సెంటర్ నుండి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు సెంట్రల్ లైటింగ్ సరిగా లేక చీకటిమయంలో మానుకోట ఉందంటూ పలుసార్లు మున్సిపాలిటీ సమావేశాల్లో ప్రజాక్షేత్రంలో ఆందోళన నిర్వహించిన సందర్భంగా ఇట్టికీలకు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పోరాటంతో నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు మున్సిపల్ విద్యుత్ సిబ్బంది లైట్లను అమర్చడం జరిగింది.

# చాలీచాలని వెతుకులతో విద్యార్థుల బతుకులు...

**- మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి.**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,( నిజం న్యూస్)తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు.శనివారం బయ్యారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కొ కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణనను ప్రయివేటు ఏజెన్సీలకు ఇవ్వటం మానేయాలన్నారు. ఆ వ్యవస్థను ప్రయివేటు పరం చేయడం అంటే పేద పిల్లల నోటికాడి ముద్దను లాక్కోవడమేననీ, కార్మికులను రోడ్డు పాలు చేయడమేనని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వచ్చాక పిల్లలకు ఓ పూట భోజనం అందుతూన్నదనీ, వారికి కొంతమేర పౌష్టికాహారం అందుతున్నదన్నారు. డ్రాపౌట్స్ తగ్గడంతో పాటు పిల్లలు శ్రద్ధగా క్లాసులు వింటున్నారని చెప్పారు. కానీ, కేంద్ర, ప్రభుత్వాలు ఆ పథకానికి ఇచ్చే నిధులను ఏటాతగ్గిస్తున్నాయని విమర్శించారు%శ్రీ%. దీనిఫలితంగా ఆ పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులు అప్పులు చేసి, పుస్తెలతాడ్లు అమ్ముకుని పిల్లలకు బువ్వ పెడుతున్నారని తెలిపారు. నెలకు వెయ్యరూపాయ గౌరవవేతనం ఇస్తే ఎట్ల బతుకుతరని ప్రశ్నించారు. ఆ పథకానికి బడ్జెట్లో నిధులు పెంచాలనీ, ఏపీ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఇస్తున్నట్టుగానే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు, విద్యార్థులు జీవించే హక్కును హరిస్తున్నదని విమర్శంచారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసి నాలుగు కోడ్లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సివిల్ సప్లయ్ ద్వారా సరుకులు అందజేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి రూపాయల గౌరవ వేతనంతో కుటుంబాలు ఎలా బతకాలలో పాలకులే చెప్పాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలనీ, వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రైతు రుణమాఫీ గురించి అగ్రికల్చర్ ఏవో,అధికారులతో సమావేశం

**- ఎమ్మెల్యే ,మురళి నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,( నిజం న్యూస్)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ గురించి మహబూబాద్ జిల్లా అగ్రికల్చర్ ఏవోఅధికారులతోమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, వారి క్యాంపుకార్యాలయంలో ఈ ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు.ఏదైతే రైతులు రెండు లక్షల రుణమాఫీ మూడు విడుదల్లో తీసుకున్న ఆయ లిస్టులో రాని వారి పేరును మళ్లీ సవరించి తక్షణమే వాటిపైన చర్యలు చేపట్టి వారికి రైతు రుణమాఫీ జరిగే విధంగా చొరవ చూపాలన్నారు అలాగే రేషన్ కార్డు లేకున్నా సరే భూమి ఉండి బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతుకు కచ్చితంగా రుణమాఫీ కావాల్సిందేనని అధికారులకు సూచించారు అలాగే టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను రెచ్చగొడుతు వారితో ధర్నాలు చేపిస్తూ ఉన్నారని, తక్షణమే రైతుల తోటి సమక్షలు నిర్వహించి వారి దరఖాస్తులను స్వీకరించి త్వరత గతిలోనే వారికి రుణమాఫీ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారురైతు రుణమాఫీ విషయంలో రైతులు ఎవ్వరు గానీ అధైర్య పడనవసరం లేదని కచ్చితంగా బ్యాంకులో రైతు రుణం తీసుకుని వారికి రుణమాఫీ చేసి తీరుతామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతును నష్టపోకుండా కాపాడుకునే బాధ్యత మా ప్రజా ప్రభుత్వానిది అన్నారు.దయచేసి రైతులు బి ఆర్ ఎస్ నాయకుల మాట విని రోడ్ల పైన ధర్నాలకు దిగొద్దని వారి యొక్క మాయలో పడి రైతుల నష్టపోవద్దన్నారు రానివారు ఎవరైనా సరే తగు కలెక్టర్ కార్యాలయంలో గాని బ్యాంకు అధికారులతో గానీ లేదా ఎమ్మార్వో ఆఫీస్ లో లేదా నా దరికి మీ యొక్క సమస్యను తక్షణమే తీసుకురావాల్సిందిగా కోరారు యుద్ధ ప్రతిపాదికన మీయొక్క రైతు రుణమాఫీ జరుగుతుందన్నరు.

# ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 24,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, శనివారం అంతర్గామ మండలం కుందనపల్లి గ్రామంలో.. ప్రభుత్వ కస్తూర్బా ఎస్ ఎస్ ఏ నిధుల నుండి ఇంటర్మీడియట్ అకాడమిక్ బ్లాక్ బిల్డింగ్ ను, 2.05 కోట్ల రూపాయల నిధులతో ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్. అనంతరం విద్యార్థులను పలకరించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే నాకు తెలియజేయండి, అని ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ సాయంత్రం డిన్నర్, పెడుతున్నారా! వారానికి నాలుగు రోజులు ఎగ్ అందిస్తున్నారా.. ప్రతి ఆదివారం పండ్లు అందిస్తున్నారా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని, విద్యార్థులు బాగా చదువుకోవాలని మంచి ఆలోచనలతో తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ.. ఇక్కడ చదువు కుంటున్న వారిని, వారికి తగిన సౌకర్యాలు సమకూర్చే బాధ్యత మనదేనని, హాస్టల్ వార్డెన్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, అంతర్గామ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, కార్పొరేటర్లు, వివిధ రకాల అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూరగాయల మొక్కలు కూరగాయ పందిళ్లకు రాయితీలు

**- ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో ప్రతి వానాకాలంలో టమాట, వంగ, బెండ, బీర, సొర, కాకర, దోస, ఆకుకూరలు, మునగ, కరివేపాకు, పూదీన మొదలైన కూరగాయల పంటలను వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని కూరగాయల సాగును మరింత ప్రోత్సహించే విధంగా జిల్లాలో రైతులను ప్రోత్సహిస్తుందని పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. కూరగాయల నారు మొక్కలు రాయితీపై ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా కూరగాయల సాగును విస్తరించే దిశగా కూరగాయ పంటలైన టమాట, వంగ నూతన పంటలైన క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలి, రెడ్ క్యాబేజీ తదితర నారు మొక్కలను అత్యంత ఆధునిక పద్ధతుల్లో ఉద్యాన నైపుణ్య కేంద్రం జీడిమెట్ల, ఉద్యాన నైపుణ్య కేంద్రం ములుగు నర్సరీలలో పెంచి రైతులకు ఒక ఎకరాకు 8 వేల మొక్కలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న నేడు ఒక ప్రకటనలో తెలిపారు.సాగునీరు, మంచి భూమి ఇతర వసతులు కలిగిన ఆసక్తి గల రైతులు ఈ నారు మొక్కలను రాయితీపై పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు సమీప వ్యవసాయ అధికారినీ లేదా ఉద్యాన అధికారినీ సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.పైన పేర్కొనబడిన పంటల నారు మొక్కలను రాయితీపై ఇవ్వడం జరుగుతుందని మరియన్న అన్నారు, రైతులు ఈ కూరగాయల సాగు చేసినప్పుడు మేలైన యాజమాన్య పద్ధతులు అయిన ఎత్తు మడులు, మల్చింగ్, ట్రెల్లిస్ విధానం, పందిరి సాగు, సేంద్రియ పద్ధతులు, వేప నూనె వాడకం, వర్మీ కంపోస్ట్ ఉపయోగించుట తదితర నూతన పద్ధతులు అవలబించాలని రైతులకు తెలియజేశారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు త్వరితగతిన, పకడ్బందీగా చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు త్వరితగతిన, పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా లక్నవరం సరస్సు ఐర్లాండ్ సందర్శించనున్న నేపథ్యంలో సుందరికరణ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐర్లాండ్ లో గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని, ఐర్లాండ్సుందరీకరణ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి. హెచ్. మహేందర్ జి, ఈ ఈ పంచాయత్ రాజ్ అజయ్ కుమార్, డిఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్సుల సంఖ్య పెంచాలి

నర్సంపేట రిపోర్టర్ ఆగష్టు 24(నిజం న్యూస్ )కనీసము మండలానికి ఒక 108 అంబులెన్సు ఏర్పాటు చేయాలి అని వరంగల్ జిల్లా చెన్నరావుపేట నల్లబెల్లి ఖానాపూర్ మండల ప్రజలు కోరుకుంటూన్నారు గత 19 సంవత్సరాల నుండి 108 అంబులెన్సులు ఈ మండలములకు కేటాయించకపోవడం ఆశ్చర్యకరంగా వుంది ఇక నైనా ఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టర్ ఎమ్మెల్యే చొరవ చూపించి ఏర్పాటు చేయించాలి అని కోరుకుంటూన్నారు

# ఆర్థిక సహాయం అందించిన జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి



మంగపేట నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు శనివారం మంగపేట మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన జబ్బ వెంకటేష్ దశదినకర్మలకు జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ మరియు మంత్రి సీతక్క జబ్బ వెంకటేష్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటారని మాసిరెడ్డి వెంకటరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్పుల దయాకర్ రెడ్డి, రవి రెడ్డి, మార్పుల మోహన్ రెడ్డి, ఎల్లగొండ వినోద్, కోరం లక్ష్మీపతి, పోదేం లింగయ్య, బోదెబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు జాతీయ లోక్ అదాలత్ ని వినియోగించుకోవాలి

**- ములుగు జిల్లా న్యాయ సేవ**




ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ ్యా రో : వ ు ు ల ు గ ు జిల్లా న్యాయ ు సేవా ధి కార సంస్థజె ఆధ్వర్యంలో, తేది:28.09.2024 రోజున నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, పోలీస్ అధికారుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్ మాట్లాడుతూ “జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు తేదీ 28.09.2024 రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయినను న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి జే. సౌఖ్య అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు, జి. రవీందర్ ,సి.ఐ. పస్రా, ఏ.శ్రీనివాస్సి.ఐ.ఏటూరునాగారం,బండారి కుమార్ సి. ఐ. వెంకటాపూర్, జే. సతీష్ ఎస్. ఐ.వెంకటపూర్, ఏ. కమలాకర్ ఎస్. ఐ పస్రా, ఎన్. శ్రీకాంత్ రెడ్డి ఎస్. ఐ.తాడ్వాయి, షైక్ మస్తాన్ డి. సి. ఆర్. బి, సి.హెచ్ వెంకటేశ్వర్ రావు ఎస్. ఐ ములుగు, ఎస్. కే. తాజుద్దీన్ ఎస్. ఐ ఏటూరునాగారం, టి. వి. ఆర్. సూరి ఎస్. ఐ మంగపేట, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు రాష్ట్ర గవర్నర్/ రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ నెల 27 న ములుగు జిల్లా పర్యటన నిమిత్తం ములుగు జిల్లా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ / రెడ్ క్రాస్ అధ్యక్షులు దివాకర టి.ఎస్ ని మర్యాదపూర్వకంగా కల్సి శాలువా , పూల మొక్కతో సన్మానించి రెడ్క్రాస్ కార్యక్రమలపై కలెక్టర్ కి వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్క్రాస్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) సిహెచ్.మహేందర్ జీ, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, రెడ్క్రాస్ జిల్లా చైర్మన్ ఎ. అప్పయ్య, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాద్ రావు, జిల్లా సలహాదారు / రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చుంచు రమేష్, పాలకమండలి సభ్యులు కె. రాజిరెడ్డి , బండి ఈశ్వర్, గూడూరు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

# ములుగు జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్



ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాలు మేరకు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, టీబి నియంత్రణ ఎయిడ్స్ మరియు లెప్రసీ విభాగం అధికారి డాక్టర్ ఏ .రాజేశం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మరియు జిల్లా డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ విపిన్ బృందం ములుగు లో ,స్టార్ హాస్పిటల్ ను క్లినికల్ ఎస్టాబ్లిమ్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ లో భాగంగా తనిఖీ చేయడం జరిగింది . ఈ తనిఖీలో హాస్పిటల్ నందు సిటిజన్ చా ర్టర్, ధరల పట్టిక ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేనట్లు నిర్ధారించడం జరిగింది. పై విధమైన సర్టిఫికెట్లు లేనందున హాస్పిటల్ కు నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య కు ఆదేశించారు. ఈ తనకి లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు పూర్ణ సంపత్ రావు సంపత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కోబల్ తండా నుండి భారీ చేరికలు

## - కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మురళి నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,( నిజం న్యూస్)మహబూబాబాద్ నియోజకవర్గంలోనిగూడూరు మండల కేంద్రంలో కోబల్ తండా గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 150 మంది, ముక్కుముడిగా గ్రామ పార్టీ అధ్యక్షులు వీరాసింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి కార్యకర్తలకు గాని నాయకులకు గాని సముచిత స్థానం కల్పిస్తామని ఎలాంటి అపోహాలకు పోకుండా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి కష్టపడి పనిచేసిన కార్యకర్తకు గాని నాయకుడు గాని ఎప్పుడూ మంచి స్థానం ఉంటుందని పార్టీకి వ్యతిరేక కళా కార్యకలాపాలు చేపడితే మాత్రం ఎవరినైనా ఉపేక్షించేది ఉండదని సూచించారు.అలాగే వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానలు నచ్చి అలాగే ఎమ్మెల్యే మురళి నాయక్ పాలన విధానం నచ్చి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఈరోజు మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నందుకు చాలా సంతోషాన్ని హార్శం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి వారు, మూడు శ్రీను, కోబల్ తండా మాజీ సర్పంచ్, తేజవత్ కిషన్, మాజీ ఉపసర్పంచ్, బోడ బిచ్చ సీనియర్ గ్రామ నాయకులు, భూక్య శంకర్, మాజీ వార్డు మెంబర్, అజ్మీర చందు గ్రామ యూత్ నాయకులు, భానోత్ యాకూబ్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, ధారావత్ శ్రీను గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు, భూక్య పాండు ఎంపీపీ ఎస్ చైర్మన్, గుగులోత్ బాలాజీ లైన్ తండా యూత్ అధ్యక్షులు, భూక్య లక్ష్మణ్ మాజీ బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో గూడూర్ మండల అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీలో చేరినటువంటి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ ఆఫీసర్ యాకయ్య కుటుంబానికి భరోసా

## -రూ:4,33,700ఆర్థిక సహాయం అందచేత



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 24 నిజం న్యూస్ మరిపెడ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ యాకయ్య మృతిచెందగా ఆయన కుటుంబానికి మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు భరోసా కల్పించారు. శనివారం ఖమ్మంలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏకయ్య భార్యకు రూ:4,33,700 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గుర్రాల రాములు మాట్లాడుతూ మాతో కలిసి పనిచేసిన మా మిత్రుడు యాకయ్య మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనను మర్చిపోలేక పోతున్నామన్నారు. వార్డు ఆఫీసర్ల సంఘం ఆధ్వర్యంలో వారికి ఆర్థికంగా తోడ్పడాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆదేశాల మేరకు 4 లక్షల 33 వేల 700 రూపాయలను వారి కుటుంబానికి అందించామని తెలిపారు. మున్సిపల్ వార్డు ఆఫీసర్ల సంఘం నాయకులు ప్రభాకర్, లింగన్న, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సమతా హైస్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



గార్ల, ఆగస్టు 24, నిజం న్యూస్:- గార్ల పట్టణం లోని సమత పాఠశాలలో కృష్ణా ష్టమి వేడుకలను విద్యార్థులంతా కలిసి ఘనంగా వైభవంగా జరుపుకున్నారు.శనివారం రోజు విద్యార్థిని విద్యార్దులు చక్కగా బాల కృష్ణుని, గోపికల, వేషధారణలలో అలంకరణ చేసుకొని అందర్నీ ఆకట్టుకునేటట్లు గా వచ్చారు .పూజా కార్యక్రమాలు చేసిన తర్వాత, చిన్ని కృష్ణులతో ఉట్టి కొట్టించారు. దశావతారంలో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయురాళ్లు,సునీత,అలివేలు,రామాదేవి, రాజేశ్వరి,శరణ్య,మనీషా మౌనిక , విద్యార్థులు ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ పుట్టపాకాల మహేష్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 నపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తూడి మేఘారెడ్డి గారి ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డి గారికి డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించిన మున్సిపాల్ చైర్మన్ పుట్టపాకల మహేష్(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 నపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తూడి మేఘారెడ్డి గారి ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డి గారికి డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించిన మున్సిపాల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

# విద్యార్తిని, విద్యార్ధులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన

## - పోలీస్, సఖి కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్త నిర్వహణ:



తంగళ్లపల్లి, ఆగస్ట్ 24, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్తిని, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తంగళ్ళపల్లి ఎస్సై డి. సుధాకర్ హాజరై మాట్లాడుతూ మహిళలపై ఎలాంటి నేరాలు జరిగినా పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని, అలాగే బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఉన్నట్లయితే లైంగిక నేరాలను పోలీసుల దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని, ఆ ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనలతో శనివారం రెండు పాఠశాలలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. బాలికలపై లైంగిక నేరాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లైంగిక నేర్వాలి జరిగినట్లయితే వెంటనే కుటుంబ సభ్యులకి గాని గురువులకు గాని తెలియ జేయాలని, బాలికలపై జరిగే నేరాలను నివారించే అవకాశం ఉంటుంది అని ఆయన అన్నారు. చిన్న చిన్న నేరాలను అరికట్టి నప్పుడే పెద్ద నేరాలు నివారించ బడుతాయని ఆయన అన్నారు. అందుకనే ప్రాతమిక స్థాయిలోనే రిపోర్ట్ చేయాలని బాల బాలికలతో పోలీసులు చైల్డ్ ఫ్రెండ్లీగా ఉంటారని, లైంగిక నేరాలకు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలుపమని, బాధితురాలి యొక్క వివరాలు ఎవరు కూడా చెప్పకుండా ఉంటారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సఖి నేటర్ పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుస్మిత, తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, మండేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది సంపత్, శ్రీనివాస్, రాజు లు, పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగులను వేధించే అధికారులపై చర్యలు తీసుకోవాలి

## - ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్





ఇల్లంతకుంట ఆగస్టు24( నిజం చెపుతాం)గిరిజన ఉద్యోగులను చిన్న చూపు చూస్తూ వేధిస్తున్న అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సంఘం తరపున డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట మండలం కిష్టరావుపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డకు మున్సిపల్ అకౌంటెంట్ గా ఉద్యోగం వస్తే ఎన్ఓసి ఇవ్వకుండా తిప్పుకోవడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి గిరిజన బిడ్డలు ఎదుగుతుంటే అనగదొక్కాలని చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.బలహీన వర్గాల ఉద్యోగులకు ఎన్ ఓ సి ఇవ్వడములో చేయడములో అలసత్వం ప్రదర్శిస్తూ మానసికముగా వేదిస్తూ డబ్బులు డిమాండ్ చేసిన అధికారులను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి. మున్సిపల్ లో ఉద్యోగం జాయిన్ కావాలని ఎన్ఓసి ఇవ్వమని సంబంధిత అధికారుల దగ్గరికి వెళితే ఎన్వోసీ ఇవ్వకుండా ఉన్నతాధికారులకు పంపించామంటూ పదే పదే తిప్పించుకోవడం పట్ల మనస్తాపం చెంది గిరిజన బిడ్డ శ్రీనివాస్ నాయక్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినాడు.పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన బిడ్డకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించి తగిన న్యాయం చేయాలని బంజారా సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి బిడ్డలు ఎంతో మందిని అధికారులు పనులు చేయకుండా తిప్పుకుంటున్నారు. గిరిజన బిడ్డలను ఉన్నతాధికారులు తక్కువ చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం. వెంటనే గిరిజన బిడ్డకు ఎన్ఓసి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ కేంద్రలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి ఆగస్టు 24 (నిజం చెపుతాం ) నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మండల్ చప్తా కే గ్రామంలో అంగన్వాడీ కేంద్రలో జగదేవి టీచర్ గారి ఆధ్వర్యంలో (ఈ సి సి ఈ) రోజు సందర్బంగా చిన్నారి చిన్నారులకు శ్రీకృష్ణుడి వేషాలు వేసి కృష్ణుడి పాటలు, కృష్ణుడి ఆటలు, నృత్యాలు నిర్వహించారు. చిన్న పిల్లల కృష్ణ. రాధిక వేశాధారణలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో మాదేవి, లక్ష్మి,కవిత,చిన్నారి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ వివేకానంద మహేంద్రాకర్ గారి జన్మదిన వేడుక పాల్గొన యువనేత సాగర్ షేట్కార్



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 24(నిజం చెపుతాం) నారాయణాఖేడ్ మున్సిపల్ కు చెందిన కౌన్సిలర్ వివేకానంద మహేంద్రాకర్ గారి జన్మదిన సందర్భంగా మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి స్వగృహంలో యువనేత సాగర్ షేట్కార్ ఆధ్వర్యంలో కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమం లో బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్ టి సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,కౌన్సిలర్ రాజేష్, హన్మడ్లు, సద్దాం, రాందిరం చైర్మన్ హనుమడ్లు షెట్, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, కొండల్ రెడ్డి, సుభాష్, బక్షిరాం,రాఘవేంద్ర సాయి, పరమేష్,సంగారెడ్డి, బక్షిరాం, నందు నారాయణాఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా తదితరులు కలరు

# ఆదివారం నుండి టెక్కలయ్య దర్గా ఉర్సు ఉత్సవాలు



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 24 (నిజం న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని బైపాస్ నేషనల్ హైవే 44 దగ్గర ఉన్న దర్గా సయ్యద్ వాహేద్ అలీ షా ఖాద్రీ (టెక్కలయ్య ) ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ఆదివారం నుండి మంగళవారం వరకు జరగనున్నాయని దర్గా నిర్వాహకులు పేర్కొన్నారు. 25 ఆగస్టు 2024 ఆదివారం సాయంత్రం 7 గంటలకు గంధంమహోత్సవం పీఠాధిపతి అబ్దుల్ వహీద్ ఖాద్రి ఇంటి నుండి ఊరేగింపుగా బయలుదేరి చౌరస్తా మీదుగా పొట్టి శ్రీరాములు చౌరస్తా గుండా రాత్రి 11 గంటలకు దర్గా దగ్గర చేరి ప్రార్థనలు సోమవారం ఉర్సు ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మంగళవారం మధ్యాహ్నం దర్గా దగ్గర పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ వహీద్ ఖాద్రి తరుపున అన్నదాన కార్యక్రమం జరగనున్నట్లు అందుకు పట్టణ ప్రజ కులాలకు మతాలకు అతీతంగా భక్తులు ఇట్టి కార్యక్రమాలకు పాల్గొనగలరని పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ వహీద్ ఖాద్రి తెలిపారు.

# ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు చందుర్తి ఆగస్టు 24(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఎా ం・ ̌ శ ా ల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని గోపికల అల్లరి మధ్య శ్రీకృష్ణుడికి వేషధారణలో ఉన్న చిన్నారులు కొట్టారు. అనంతరం పిల్లలు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



**తంగళ్లపల్లి, ఆగస్టు 24, (నిజం చెపుతాం)** తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలను మిత్ర సేన యూత్ అధ్యక్షుడు బొనుగాని రంజిత్ యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులచే నృత్య ప్రదర్శనతో పాటు ఉట్టి కొట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యయులు ఎస్. ఎల్లయ్య, ఎపిపిసి చైర్మన్ బి. రేణుకా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సభ్యులు, మాజీ సర్పంచ్ కొయ్యాడ రమేష్, గాదం సురేష్ యాదవ్, తోకల ఐలేష్ యాదవ్, మునిగెలా రాజు, గుగ్గిల భరత్, రాజు అజయ్, కళ్యాణ్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి తరలిరండి

## - అంబెద్కర్ సంఘం మండల అధ్యక్షులు:



ఇల్లంతకుంట, ఆగస్టు 24, (నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో నవభారత నిర్మాత డా.బాబాసాహెబ్ అంబెద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోన్నత కార్యక్రమానికి తరలిరావాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో ఉన్న అంబెద్కర్ విగ్రహం దగ్గర మాట్లాడుతూ ఈ నెల అనగా తేది:25-08-2024 ఆదివారం రోజున ఉదయం 11గంటలకు కందికట్కూరు గ్రామ అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మానకొండూర్ శాసనసభ్యులు డా కవ్వంపెల్లి సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు ప్రొఫెసర్ కాశీం విశిష్ట అతిథులుగా ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఓరుగంటి ఆనంద్ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యేలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నతాధికారులు దళిత, బహుజన ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గణపతి ఫ్యాషన్స్ షాపును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో శ్రీ గణపతి ఫ్యాషన్స్ నూతన బట్టల షాపును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డిగారుగణపతి ఫ్యాషన్స్ షాపు ఓనర్ విజయ్ గారికి ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాలిపోయిన కిరాణం షాప్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి బ్యూరో 24 ఆగస్టు (నిజం న్యూస్) : జిల్లా కేంద్రంలో కమాన్ చౌరస్తాలో షాక్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన కిరాణం షాపును పరిశీలించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తాలో శ్రీరామ ఆంజనేయ కిరాణం షాపు షాక్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన షాపును పరిశీలించి కిరాణం షాప్ ఓనర్ కృష్ణ దగ్గర నుండి అన్ని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది భారీ ఆస్తి నష్టం జరిగిందని కిరాణం షాప్ ఓనర్ ఎం కృష్ణ ఎమ్మెల్యే మేఘా రెడ్డికి తెలియజేయడం జరిగింది. %మీూా% కిరాణం షాప్ ఓనర్ కృష్ణ కు 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ప్రభుత్వం తరఫునుంచి అన్ని విధాలుగా ఆదుకుంటానని %మీూా% హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ జిల్లా ప్రచార కార్యదర్శిగా తోకల శ్రీను నియమకం

**- గద్దల రమేష్ మాదిగ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు**



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 24(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కేంద్రంలో ప్రకృతి ఆశ్రమంలో శనివారం మాదిగ జేఏసీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగినది ఈ సమావేశానికి మాదిగ జేఏసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా పిడమర్తి రవి ఆదేశానుసారంగా జిల్లా ప్రచార కార్యదర్శిగా తోకల శ్రీను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన , మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ ఈ సందర్భంగా తోకల శ్రీను మాట్లాడుతూ నామీద నమ్మకంతో నాకు జిల్లా పదవి ఇచ్చినందుకు మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా. పిడమర్తి.రవి కి మరియు, జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ కు రాష్ట్ర నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిదేలా తిరుమలరావు కి కృతజ్ఞతలు తెలిపినరు జోగ రావు, తిరుమల్ రావు మాట్లాడుతూ మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకోసం డా.పిడమర్తి.రవి నాయకత్వంలో క్రమ,శిక్షణ కలిగిన నాయకులుగా,శక్తి వంచన లేకుండా పనిచేయాలని వారు తెలిపినారు

## రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలి

**- పవర్ లిప్టింగ్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి.**



భద్రాచలం ఆగస్టు 24 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాదులోని బాలానగర్ లోఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1 న రెండు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీల లో ప్రతి ఒక్కరూ పార్టిసిపేట్ చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అందరూ జిమ్ కోచ్ లకు మరియు జిమ్.ప్రోప్రైటర్స్కి.తెలియజేయునది ఏమనగా మీ జిమ్ లో ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి కనబరిచినటువంటి క్రీడాకారులను 26వ తేదీ లోపు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి కి పూర్తి వివరాలను పంపగలరు.ఈ పోటీలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు అక్టోబర్ నెలలో గోవాలో జరిగే నేషనల్ బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక చేయబడతారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మరిన్ని వివరములకు జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి 9966588688 నెంబర్ను సంప్రదించగలరు.

## డిగ్నిటీ ఆల్కలిన్ వాటర్ ప్యూరిఫికేషన్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లందు ఆగస్టు 24 (నిజం న్యూస్)డిగ్నిటీ ఆల్కలిన్ వాటర్ ప్యూరిఫికేషన్ షోరూమ్ ను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మనం తాగుతున్న నీటిలో నాణ్యత లేదని స్వచ్ఛమైన నీరు తీసుకోకపోవడం వల్ల 320 రకాల రోగాలు వచ్చే అవకాశం ఉందని అనారోగ్యం బారిన పడే అవకాశాలు చాలా .ఎక్కువగా ఉన్నాయి అన్నారు అందులో భాగంగా ఇల్లందు పట్టణంలో మొట్టమొదటిసారిగా ఆర్మీ రవి గారి ఆధ్వర్యంలో సత్య వాటర్ సొల్యూషన్ ఏజెన్సీ ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించే డిగ్నిటీ హాల్కిలింగ్ వాటర్ ప్యూరిఫికేషన్ షోరూమ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు ఈ వాటర్ ప్యూరిఫికేషన్ సైతం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ధరలో ఉందని ప్రతి ఒక కుటుంబం రోగాల బారిన పడకుండా స్వచ్ఛమైన నీటిని తీసుకునేందుకు డిగ్నిటీ ఆల్కలిన్ వాటర్ ప్యూరిఫికేషన్ కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు ఎండి శ్రీధర్ రెడ్డి మార్కెటింగ్ మేనేజర్ ధారావత్ మోహన్ నాయక్ కౌన్సిలర్లు అంకపాక నవీన్ కుమార్ వారా రవి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ మారకద్రవ్య వ్యతిరేక సదస్సు**




భద్రాచలం ఆగస్టు 24 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ.ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) పాల్వంచలో "యాంటీ- ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలన" అనే అంశంపై అవగాహన సదస్సును డిసిప్లినరీ కమిటీ మరియు యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి శ్రీ ఆర్. సతీష్ కుమార్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ యొక్క ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడడం గాని మారకద్రవ్యాలను వినియోగించడం కానీ చేయరాదని, దీనివలన విద్యార్థుల యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి తన యొక్క లక్ష్యంపై దృష్టి సారించి ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టంతో కష్టపడి చదవాలని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి శ్రీ వి.వినయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్వంచ, మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడకూడదని ర్యాగింగ్ చేసినట్లయితే వారికి చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని దీనివలన వారు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ బి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కళాశాలలో చదువుకొని వారి యొక్క తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని, ఇటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ డిస్పినరీ కమిటీ కోఆర్డినేటర్లు డి..రమేష్, డాక్టర్ వేముల కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పారిల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పి శ్రీనివాసరావు, డాక్టర్ స్వరూప రాణి, శ్రీదేవి ,విమల , దీపిక,హారిక మరియు నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## కొత్త ఓటర్లను చేర్పిస్తూ పాత ఓట్లపై అభ్యంతరాలను తెలపండి

**- ఆర్డిఓ దామోదర్**

**- ఓటర్ లిస్ట్ సవరణపై ప్రత్యేక సమావేశం**



భద్రాచలం ఆగస్టు 24( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఓటర్ లిస్టుల సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులను ఓటర్లుగా చేర్పిస్తూ పాత ఓటర్ లిస్టులో చనిపోయిన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయిన వారి సమాచారాన్ని బిఎల్ఓలోకి అందించాలని అదేవిధంగా జిగ్జాగ్ ఉన్న హౌటళ్లను క్రమ పద్ధతిలో వార్డులు వారిగా మార్పులు చేర్పులు చేసుకునేందుకు అధికారులకు సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు కోరారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ దామోదర్ రావు మాట్లాడుతూఓటర్ లిస్టులో అనేక రకాల మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరాన్ని గుర్తించామని ప్రధానంగా వేరే వార్డులో నివాసం ఉంటున్న ఓటర్లకు ఇతర వార్డులో ఓట్లు కలిగి ఉండటంతో పోలింగ్ సమయంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొంతమంది ఓటర్ల ఫోటోలు కూడా సరిగ్గా లేకపోవడంతో హౌటకు వినియోగించుకున్న సందర్భంలో పోలింగ్ ఏజెంట్లతో ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా చనిపోయిన వారు ఓట్లు కూడా తొలగించకపోవడం కూడా పెద్ద సమస్యగా ఏర్పడిందని ఈ నేపథ్యంలో ఓటర్ లిస్టులో సవరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించి భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. అదేవిధంగా ఈ సంవత్సరం జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా చేర్పించాల్సిన బాధ్యత అధికారులతో పాటు రాజకీయ పార్టీలపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరళ నరేష్ భారతీయ జనతా పార్టీ నుండి కుంజా ధర్మారావు మాస్ లైన్ పార్టీ నుండి కచ్చల కల్పన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బందర్ శరత్ బాబు శివ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ విద్య అందించడమే ఓపెన్ యూనివర్సిటీ లక్ష్యం




భద్రాచలం ఆగస్టు 24 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచఅందరికీ నాణ్యమైన విద్యడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పాల్వంచ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవి. నాణ్యమైన విద్యనందరికీ అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఏర్పడినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, పాల్వంచలో డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ మరియు బిఆర్ అంబేద్కర్ కోఆర్డినేటర్ పారిల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఉన్నత విద్యకు దూరమైనటువంటి మహిళలు ,గృహిణులు, యువత సద్వినియోగం చేసుకోగలరు. డిగ్రీ స్థాయిలో బిఏ, బీకాం, బీఎస్సీ నందు చేరుట కొరకు ఈ నెల 31 వరకు గడువును పెంచడం జరిగింది. విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ గానీ, ఓపెన్ ఇంటర్మీడియట్ గాని, డిప్లమా గాని, రెండు సంవత్సరాల ఐటిఐ ను పూర్తిచేసిన అందరూ అర్హులని, ఈ సదవకాశాన్ని అందరు వినియోగించుకుని నాణ్యమైన విద్యను పొందగలరని తెలియజేశారు. వివరాలకు పారెల్లి శ్రీనివాస్ కోఆర్డినేటర్ను సంప్రదించగలరు. 7981259800, 73829 29727.

## గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





టేకులపల్లి ఆగస్టు 24 ( నిజం చెపుతాం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఈరోజు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిపి జరిపారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 26వ తేదీ సోమవారం నాడు వచ్చింది. ఈ సందర్భంగా కృష్ణుడి గురించి.. కృష్ణాష్టమి విశిష్టత గురించి ఇప్పుడు తెలుసుకుందాం%శ%కన్నయ్య జన్మ రహస్యం..భాగవతం ప్రకారం.. పరమ రాక్షసుడైన కంసుడి చెల్లెలు దేవకి. తనకి ఆమె అంటే ఎంతో ప్రేమ. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలి కడుపులో ఎనిమిదో సంతానంగా పుట్టే కుమారుడు కంసుడిని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి, బావ వసుదేవులను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలను పురిట్లోనే చంపేస్తుంటాడు.విష్ణుమూర్తి ప్రత్యక్షమై..అదే సమయంలో ఆ చిన్నారి శ్రీ విష్ణుమూర్తిగా ప్రత్యక్షమై ఏం చేయాలో వివరిస్తాడు. వెంటనే వసుదేవుని సంకెళ్లు తెగిపోతాయి. కారాగారం తలుపులు తెరచుకుంటాయి. సైనికులు సొమ్మసిల్లి పడిపోతారు. ఆ బాల కృష్ణుడిని వసుదేవుడు బుట్టలో నిద్రపుచ్చి రేపల్లెకు బయలుదేరుతాడు. అప్పుడు దారిలో కుండపోతగా వర్షం కురుస్తుంది. కన్నయ్యపై వర్షపు చినుకులు పడకుండా ఆదిశేషుడు పడగలా మారి గొడుగు పడతాడు. ఆ తర్వాత వసుదేవుడు యమునా నది దాటుకుంటూ వెళ్లి రేపల్లె చేరుకుంటాడు. అక్కడ యాదవ రాజైన నందుని భార్య యశోద ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది గమనించిన వసుదేవుడు కన్నయ్యను యశోద పక్కన పడుకోబెట్టి.. ఆడపిల్లను తన చేతుల్లోకి తీసుకుని అక్కడి నుంచి తిరిగి కారాగారానికి తీసుకెళ్తాడు. అప్పుడు తన సంకెళ్లు వాటికవే పడతాయి. భటులు మేల్కొంటారు. పసిబిడ్డ ఏడుపులు విని కంసుని సమాచారం చేరవేస్తారుగోకులాష్టమి..ఆకాశవాణి చెప్పిన ప్రకారం మగ బిడ్డ పుట్టాలి. ఆడపిల్ల పుట్టిందని.. తన వల్ల కంసుడికి ఎలాంటి ప్రమాదం ఉండదని దేవకి ఎంత బతిమాలినా కంసుడు పట్టించుకోకుండా చంపడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడే ఆ పాప యోగ మాయగా మారి.. కంసుడికి దొరక్కుండా పైకి ఎగసి "నిన్ను చంపేవాడు పుట్టాడు.. రేపల్లెలో పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమవుతుంది. మరోవైపు రేపల్లెలో నందుడి ఇంట మగ బిడ్డ జన్మించడంతో రేపల్లెలో పెద్ద ఉత్సవం జరిపిస్తారు. అదే గోకులాష్టమిగా ప్రసిద్ధికెక్కింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి , కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లాప్టాప్ లను బహుకరించిన సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క




మధిర, ఆగస్టు24. చెపుతా%శ%. మధిర పట్టణంలో ప్రభుత్వ బిసి బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో చదువులలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క లాప్టాప్ లను బహుమతిగా అందజేశారు. నీట్ పరీక్షల్లో మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు రెండవ కుమారుడు దారా పృద్వితేజ ను అభినందించి లాప్టాప్ ను బహుమతిగా అందచేసారు. పదవ తరగతిలో మధిర మండలం మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన వడ్డెరపు జయశ్రీ 10/10 జిపిఎ సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో మధిర కి చెందిన పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి మధిర టాపర్గా నిలిచారు.ఇంటర్ సెకండ్ ఇయర్లో బై పి సి విభాగంలో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన కృష్ణాపురం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకి చెందిన కె. మణికంఠ 984 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచారు.ఇంటర్ సెకండ్ ఎంపిసిలో 982 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించిన మధిర బీసీ గురుకుల కళాశాల విద్యార్థి యం నాగలక్ష్మి కళాశాల టాపర్ గా నిలిచారు.జేఈఈ మెయిన్స్ లో జాతీయస్థాయిలో ఓపెన్ క్యాటగిరిలో 99.75 పర్సంటేజీతో 4014 ర్యాంకు సాధించి రేగళ్ల కౌశిక్ హైదరాబాద్ ఐఐటీలో సీట్ సాధించి టౌన్ టాపర్గా నిలిచారు. వీరికి లాప్టాప్ లను బహూకరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్త. జిల్లా కాంగ్రెస్ నాయకులు మధిర మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు. శీలం విద్యాలత విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్ రెడ్డి. మధిర ఎస్సీ సెల్ అధ్యక్షులు ధార బాలరాజు.వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**- అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు..**

**- రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణ...**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు య లమంచి వంశీకృష్ణ..**




చర్ల ఆగస్టు 24 (నిజం న్యూస్)తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చర్ల లో రైతులు ధర్నా- రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 60 శాతం రైతులకు రుణమాఫీ పోందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణడిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి తహసిల్దార్ పి. శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోజిల్లా లో 46శాతం రైతులకు మాత్రమే ఇప్పటి వరకు రుణమాఫీ జరిగింది అని మిగితా 55 మంది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ డెంగీ, చికెన్ గున్యా, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు తో నడవలేని స్థితిలో తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజు కో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారని, వ్యవసాయ శాఖ 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పహణినకల మీ పహణి ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు , మండల కమిటీ సభ్యులు కారం నరేష్, దొడ్డి హరినాగ వర్మ, మాజీ ఎంపిటిసి రామారావు పెద్ద ఎత్తున రైతు క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బోనకల్ మండల వ్యవసాయ అధికారి కి రైతు రుణమాఫీ పై వినతి పత్రం అందజేసిన టిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల కమిటీ



బోనకల్, ఆగస్టు 24. నిజం చెప్పుతాం. బోనకల్ మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో 75% మంది రైతులకి రుణమాఫీ జరగలేదు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరణ కోరగా ఏటువంటి షరతులు లేకుండా సంబంధిత అధికారులచే పరిశీలన చేసి రైతులందరికీ రుణమాఫీ చేస్తామని తెలియజేశారు. కావున మండలంలోని రైతులందరికీ రుణమాఫీ విషయంలో రేషన్ కార్డు లేనివారికి కుటుంబ పరిశీలన చేసి రైతులందరికీ 100% న్యాయం జరిగే విధంగా సహకరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ నందిని చేతుల మీదుగా సైకిల్ పంపిణీ





బొనకల్, ఆగస్టు24, నిజం చెపుతాం: మండల పరిధిలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు సీఈవో ఫార్చ్యూన్ ఫండ్ మరియు ఎస్2 టెక్ సెయింట్ లూయిస్-యూఎస్ఏ వారిచే అందించబడిన 3 లక్షల విలువ గల 20 సైకిల్ లను మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన నందిని విక్రమార్కకి ప్రజలు, దారి పొడవునా పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందిని విక్రమార్క మాట్లాడుతూ మండల ప్రజలకు సేవ చేయాలనే తపనతో కార్యక్రమాలు అమ్మ ఫౌండేషన్ ద్వారా చేపట్టామని అన్నారు. వికలాంగులకు, సైకళ్లను పంపిణీ చేయడానికి సహకరించిన దాతలకు వారి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం ఉండడం మధిర నియోజకవర్గం 1000 కోట్లు నిధులు మంజు రావడం మన అదృష్టం. త్వరలోనే సమస్యలను తీరతాయి. ప్రజల యొక్క అదృష్టమని, మదిర నియోజకవర్గం ప్రతి మారుమూల పల్లెల యొక్క స్థితిగతులు మారబోతున్నట్లు వారి తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్. వై పి పి రమేష్, మధిర కౌన్సిలర్ ధని కుమార్, తూమిటి నవీన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు, మీసేవ కోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బిపి నాయక్, ఎస్సీ సెల్ ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల శాఖ అధ్యక్షులు, గ్రామ నాయకులు, మండల నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు..

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



భద్రాచలం ఆగస్టు 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లా ఆధ్వర్యంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ముందుగా విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల ఆవరణ మొత్తం ను ప్రత్యేకంగా అలంకరించి అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత ఉట్టికొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు రమేష్ బాబులు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలన్న లక్ష్యంతోనే లిటిల్ ఫైబర్స్ విద్యా సంస్థలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా రానిచ్చేందుకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని గుర్తు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యం అవటంవల్ల మానసిక ఉత్తేజం పెంపొందించడమే కాక విద్యార్థులు దాగి ఉన్న కలను వెలికి తీసే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు. కృష్ణాష్టమి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కోటడం చూసి తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కో డైరెక్టర్ శ్రీ మాగంటి సాయి సూర్య, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముని దర్శించుకున్న అటవీ, ట్రైకార్ చైర్మన్ లు



భద్రాచలం ఆగస్టు 24 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్. శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వీరికి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తయారు అమ్మవారిని, అభయాజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారి రమాదేవిఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో విరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ ఛైర్ పర్సన్ నూతనంగా (డీసీఎంఎస్) డైరెక్టర్ గా ఎన్నికైన కుంచపు వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు

**- అందరివాడు ప్రజలమనిషికి దక్కిన అరుదైనగౌరవం**





ఆగస్టు 24(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధినేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్గా నియమితులైన(డిసిఎం ఎస్)డైరెక్టర్ కుంచపు వెంకటేశ్వర్లు ని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ సూతగాని జైపాల్ తమ ఛాంబర్లో ఘనంగా సన్మానించినారు అనంతరం వివిధ సంఘాల నాయకులతో కలిసి హనుమాన్ బజార్లో మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు అనంతరం సంఘ సమావేశంలో కుంచపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేషనల్ లేబర్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్గా ఖమ్మం జిల్లా 3టౌన్ కు చెందిన నన్ను డైరెక్టర్ గానియమించిన సంస్థ చైర్మన్ ఎస్ ఆర్ కుశలకర్ వైస్ చైర్మన్ కాశీపేట లింగయ్యలు ఢిల్లీలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేసినారు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని ప్రతి కుల సంఘ ప్రతినిధులకు నాయకులకు అందుబాటులో ఉంటూ సబ్బడ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు నిత్యం అండగా ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు ఓర్సు శ్రీనివాసరావు పూనకంటి రామారావు బండారు తిరుపతిరావు ఖమ్మం జిల్లా వడ్డెర సంఘం నాయకులు పల్లపు రాము సంపంగి లక్ష్మణ్ గుడి చైర్మన్ ఓర్సుశీను వేముల కోటేశ్వరరావు వేముల బాలయ్య ఓర్సుగోపాలు ఓర్సు నాగరాజు ఆర్ట్ రాజు వేముల శీను తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ప్రభుత్వ గురుకులాలు...








**- సమస్యల సుడిగుండంలో విద్యార్థులు, అయోమయంలో తల్లిదండ్రులు.**

**- వేరే భవనంలోకి హాస్టల్ ను తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్.**

మహేశ్వరం, ఆగస్టు 24 నిజం, న్యూస్ ప్రతినిధి :పేరుకే గురుకుల కళాశాలలు సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో కందుకూరు గురుకుల కళాశాల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని నాదర్ గుల్ లో నిర్వహిస్తున్నారు. అక్కడ విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక భవనం శిథిలావస్థకు చేరి తీవ్ర దుర్భరంగా తయారైందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మరుగుదొడ్లు సైతం తీవ్ర దుర్గంధంతో విద్యార్థులకు అంటువ్యాధులు సోకి రోగాల బారిన పడుతున్నా ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణంగా ఉందని తల్లిదండ్రులు శనివారం నాడు మూకుమ్మడిగా ఆకస్మికంగా జూనియర్ కళాశాలను తనిఖీ చేయడంతో హాస్టల్ బండారం బయటపడింది. హాస్టల్లో నెలకొన్న పరిస్థితులను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు. హాస్టల్లో ఫినాయిల్ సైతం లేకపోవడం పరిస్థితి ఎంత దుర్భరంగా తయారైన ప్రభుత్వం స్పందించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు ధర్నా నిర్వహించారు. హాస్టల్ ను వేరే భవనంలోకి మారిస్తేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, అప్పుడే హాస్టల్లో ఉంచుతామని తల్లిదండ్రులు అంటున్నారు. లేదంటే విద్యార్థులను తమ ఇండ్లకు తీసుకెళ్తామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చలికి వానకు తట్టుకోలేక సరైన కిటికీలు లేకపోవడంతో కిటికీలకు చెద్దర్లు కట్టుకొని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. హాస్టల్ భవనానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్న హాస్టల్లో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. హాస్టల్లో 40 మంది విద్యార్థులకు ఒక ఫ్యాన్ ఉన్న అది కూడ పని చేయకపోవడం శోచనీయమని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థులు దోమల కాటుకు గురౌతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సైతం సక్రమంగా లేక పోవడంతో మురుగునీరుతో నిండిపోయి మరుగుదొడ్లు సైతం తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. కొత్తగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి విద్యార్థుల బాధలను పట్టించుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎక్కడ చూసినా హాస్టల్ లో అపరిశుభ్రత రాజ్యమేలుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్ ను వేరే భవనంలోకి తరలించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ దాన మయ్య ను వివరణ కోరగా హాస్టల్ పరి స్థితిపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ హాస్టల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక మాటిమాటికి బాత్రూంలు నిండుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వేరే భవనాన్ని మార్చడాన్ని పరిశీలిస్తున్నాం.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

**- పిఎసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి..**



మాడ్గుల ఆగస్టు 24 (నిజం చెపుతాం):మాడ్గుల మండలానికి చెందిన పలుగు తండా గ్రామపంచాయతీలోని పడమటి తండాకు చెందిన జటావత్ జైపాల్ నాయక్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం ఆర్కపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ కల్లు రాజవర్ధన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ట్రస్టు ద్వారా 3000/ వేల రూపాయలు,పిఎసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి జైపాల్ నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వ్యక్తిగతంగా 3000/ వేల రూపాయలు మొత్తం 6000 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు పిఎసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజవర్ధన్ రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు మేరావత్ వాసురామ్, జటావత్ శర్మ,లాలు,రాజు, యాచారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారులను కలిసిన రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు



మహేశ్వరం, ఆగస్టు 24 నిజం, న్యూస్ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ ను, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి శ్రీనివాసును రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు రఫీక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత కోనో కార్పస్ చెట్లు తొలగించడం అభినందనీయం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా**





భద్రాచలం ఆగస్టు 24 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదుమ్ముగూడెం ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నిషేధిత కోనో కార్పస్ చెట్ల ను ఈ నెలాఖరులోగా తొలగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలను, మున్సిపల్ అధికారులను ఆదేశించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా అన్నారు. కోనో కార్పస్ మొక్కల ను పలు దేశాలలో నిషేధించడం జరిగిందన్నారు. ఆ మొక్కల వలన ప్రజలకు కలిగే హానిని పర్యావరణ వేత్తలు సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. గత వారం రోజుల క్రితం కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని మండల తహసీల్దార్, ఎంపిఓ కు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక మొదలు పర్ణశాల వరకు ప్రధాన రహదారి వెంట హరితహారం లో వేసిన మొక్కలను సైతం ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో తొలగించడం జరుగుతుందని అన్నారు. కోనో కార్పస్ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు మండల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల/తలకొండపల్లి ఆగస్టు 24 (నిజం చెపుతాం) తలకొండపల్లి మండలంలో ని గట్టు ఇప్పలపల్లి గ్రామవాసి నిరుపేద కుటుంబానికి చెందిన పోలే చెన్నమ్మ శుక్రవారం అనారోగ్యలతో బాధపడుతు మృతి చెందినది. ఈ విషయాన్ని స్థానిక ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ముకురాల అశోక్ గౌడ్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దుబ్బ జంగమ్మ,మైసయ్య,మాజీ ఉపసర్పంచ్ హరికిషన్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు మండల కృష్ణయ్య,దుబ్బ చెన్నయ్య,కావాలి కృష్ణయ్య, మోకురాల ఆంజనేయ గౌడ్, కొమ్ము చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- పౌరసరపరాల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్.**



మహేశ్వరం, ఆగస్టు 24 నిజం, న్యూస్ ప్రతినిధి: వసతి గృహాల్లో ఆహార నాణ్యత విషయం లో రాజీ పడే ప్రసక్తే లేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం మహేశ్వరం లో ఆయన మాట్లాడుతూ..హాస్టళ్ల లో గురుకులాల్లో మధ్యాహ్న భోజనం కోసం సరఫరా చేసే బియ్యం నాణ్యత విషయంలో తగిన జాగ్రత్తలు, ప్రమాణాలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రతి హాస్టల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, బియ్యం ను తగిన భద్రత తో నిల్వ చేస్తున్నారా లేదా అన్న విషయం లో సమగ్ర నివేదిక అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఒక వేళ మిడ్ డే మీల్స్ బియ్యం నాణ్యతా యుతంగా లేకపోతే,వండటానికి పనికి రావు అనుకుంటే వాటి బదులు వేరే సన్న బియ్యం ఇచ్చే అవకాశం ఉందని రఘు రఘునందన్ సూచించారు. విద్యార్థులు ఇంటిని వదిలి వచ్చి, హాస్టళ్ల లో ,రెసిడెన్షియల్ పాఠశాల ల్లో ఉంటున్నారని వారికి అందజేసే ఆహారం కూడా ఇంట్లో వండినట్టే ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తాం: టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారి విజయశ్రీ...



గండిపేట్, ఆగస్టు 24 (నిజం చెపుతాం): అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపి అధికారి విజయలక్ష్మి హెచ్చరించారు. కార్వాన్ టోలిచౌకిలో జిహెచ్ఎంసి అధికారులు శని వారం అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఈ కూల్చివేతలో సెక్షన్ అధికారి ప్రకాష్ తోపాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.